www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 62 శుక్రవారం, జూలై 17, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

ఆరోగ్యం, ఆపరేషన్‌పై గవర్నర్ ఆరా

త్వరగా కోలుకుని మళ్లీ విధుల్లోకి రావాలని ఆకాంక్ష



2లో

# 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- బిజినెస్ జాబితాను విడుదల చేసిన సెక్రటరీ జనరల్



**న్యూఢిల్లీ,జూలై 16 :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల

మిగతా2లో...



# బోనమెత్తిన గోల్కొండ

- గోల్కొండ కోటలో ప్రారంభమైన ఆషాడ బోనాల ఉత్సవాలు
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు
- కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ పూజలు
- వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి సురేఖ

**హైదరాబాద్,జూలై 16 :** గోల్కొండ కోట జగదాంబిక అమ్మవారి బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని లంగర్ హౌజ్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో అటవీ, పర్యావరణ,

మిగతా2లో...

# సీతారామను పూర్తి చేస్తాం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- లక్షల ఎకరాలకు నీళ్లిచ్చినట్లు బీఆర్ఎస్ నేతల డ్రామాలు : నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు : రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**సత్తుపల్లి, జూలై 16 :** గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలను సరిదిద్ది సీతారామ ఎత్తిపోతల పథకాన్ని శరవేగంగా పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం యాతాలకుంటకు వచ్చిన ఆయన నీటిపారుదల శాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి యాతాలకుంట సొరంగ కాలువ మార్గాన్ని (టన్నెల్) పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ జూలూరుపాడు టన్నెల్‌ను త్వరితగతిన పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్‌ను గోదావరి జలాలతో నింపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల రీ-డిజైన్ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల అంచనాలను భారీగా పెంచి ప్రజాధనానికి నష్టం కలిగించారని ఆరోపించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో

మిగతా2లో...

# వేర్ హౌసింగ్ సామర్థ్యం పెంపు

వచ్చే 20 ఏండ్ల గిడ్డంగుల అవసరాలపై అధ్యయనం చేయండి

వడ్డీ భారాలు తగ్గించుకోవాలి

ప్రభుత్వ కార్పొరేషన్లకు మంత్రి తుమ్మల సూచన



2లో

# ఎడ్యుకేషన్ జిహాద్‌పై బిజెపి ఆగ్రహం

- సైదాబాద్ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి
- బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు డిమాండ్

**హైదరాబాద్,జూలై 16 :** 'ఎడ్యుకేషన్ జిహాద్' ఉదంతాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసారి స్పష్టం చేశారు. ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిష్పాక్షిక మైన, సమగ్రమైన దర్యాప్తు జరపాలన్నారు. పాఠశాల యాజమాన్యంతో పాటు కారకులైన ప్రతి ఒక్కరిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని రాంచందర్ రావు పేర్కొన్నారు. సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్ ఘటనపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు



రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో 'ఎడ్యుకేషన్ జిహాద్' తారాస్థాయికి చేరిందంటూ ఆయన మండిపడ్డారు. ఇందుకు

మిగతా2లో...

# రిటైర్డ్ ఇంజనీర్లు సలహాలు ఇస్తే బెదిరింపులా..?

- కరెంట్ లేక అల్లాడుతుంటే పట్టించుకోరా..?
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్,జూలై 16 :** రిటైర్డ్ ఇంజినీర్లు, తెలంగాణ సాగునీటి పారుదల శాఖ మేడిగడ్డ గేట్లు మూయకుండా కన్నెపల్లి గేట్లు ఎత్తొచ్చని చెప్తే.. ఆ నీళ్లు ఎత్తొచ్చని చెప్పిన ఇంజినీర్లను జైళ్లలో పెడతమని, బెల్ట్‌తో కొడ్తమని రాజకీయాలు చేస్తున్నది మీరని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు నీరందంచండి..కరెంట్ ఇవ్వండి.. విద్యుత్ సామర్థ్యం ఉన్నది.. విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. బొగ్గు లేక విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. దృష్టి పెట్టండి అని ప్రభుత్వాన్ని ముల్లు కట్టె పెట్టి నిద్రలేపుతున్నాం. మీకు విషయాలు చెబుతున్నమన్నారు. రాజకీయాలు చేయడం మీరు మానండి.. విద్యుత్ ఉత్పత్తి పెంచండి.. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇవ్వండని ప్రభుత్వానికి హరీశ్ రావు సూచించారు.. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ చేస్తారట. కమీషన్ల కోసం గ్రీన్ ఎనర్జీ పాలసీని నిలిపేశారు. నాణ్యమైన బొగ్గును వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. దేవాదులకు నీళ్లు అందడానికి కారణం

మిగతా2లో...



# యూకెతో ఆర్థిక ఒప్పందంతో అధిక ప్రయోజన్

తెలంగాణకు అనుకూలంగా మలచకుంటాం

యుకెకు ఎగుమతులు పెంచుతాం: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జూలై 16 :** భారత్- యునైటెడ్ కింగ్ డమ్ ల మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం వల్ల తెలంగాణా గరిష్ఠ ప్రయోజనం పొందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. బుధవారం నుంచి అమల్లోకి వచ్చిన ఈ ఒప్పందం వల్ల దేశం నుంచి ఎగుమతి అయ్యే 99 శాతం పారిశ్రామిక ఉత్పత్తులపై యుకె సుంకాలను తొలగించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. యుకె డిప్యూటి ట్రేడ్ కమిషనర్ చంద్రు కె అయర్ ఆధ్వర్యంలో గురువారం నాడు సచివాలయంలో తనను కలిసిన ప్రతినిధి బృందంతో శ్రీధర్ బాబు సమావేశమ య్యారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం భారీగా వృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు. రెండు దేశాల మధ్య రూ.32.56 లక్షల కోట్ల వాణిజ్యానికి అవకాశం ఉందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తెలంగాణాలో పారిశ్రామిక వస్తూత్పత్తి, లైఫ్ సైన్సెస్, ఏవియేషన్, డిఫెన్స్, ఐటి, సెమి కండక్టర్స్, చిప్ ల డిజైన్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులకు అత్యంత అనుకూల పరిస్థితులు ఉన్నాయని చెప్పారు.

మిగతా2లో...

# ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

- మంత్రి సీతక్క వెల్లడి



2లో

శుక్రవారం,
జూలై 17, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కేంద్ర ప్రభుత్వం 5 కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచేందుకు చట్ట సవరణ చేయనుంది. గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టంలో కీలక సవరణలు చేపట్టనుంది. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లుపై ఈ సమావేశాల్లో చర్చించి.. ఆమోదం తెలపనుంది. ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉన్న 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు'పై తుది నిర్ణయం తీసుకోనుంది. జనన, మరణాల ఆలస్యం రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయనుంది. జాతీయ గౌరవానికి భంగం కలిగించడాన్ని నిరోధించే చట్టానికి మరికొన్ని సవరణలు చేయనుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆలస్యపు చెల్లింపుల పరిష్కారం కోసం సరికొత్త బిల్లులను ఈ సమావేశాల్లో తీసుకురానుంది. ఉాస్టార్టప్లు సొంతంగా ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్ట సవరణ చేయనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు నిధుల వ్యయంపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించనుంది. ఆగస్ట్ 13వ తేదీతో ఈ వర్షాకాల సమావేశాలు ముగుస్తాయి.

## పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

**హైదరాబాద్,జూలై 16:** కుడి భుజానికి శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన గవర్నర్.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శ అనంతరం గవర్నర్, పవన్ కల్యాణ్ నివాసంలోని లైబ్రరీని కూడా సందర్శించారు. అక్కడ రచయితలు, పరిశోధకులు, విశ్లేషకులు, ప్రజా విధాన రూపకర్తలు రచించిన పలు విలువైన పుస్తకాలను పరిశీలించారు. పుస్తకాలలోని అంశాలు, సమకాలీన సామాజిక, పరిపాలనా, ప్రజా విధానాలపై పవన్ కల్యాణ్‌తో గవర్నర్ ఆసక్తికరంగా చర్చించారు. ఈ సందర్భంగా పవన్ అభ్యర్థన మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఒక పుస్తకంపై తన ఆటోగ్రాఫ్ కూడా చేశారు. ఈ ఆత్మీయ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. తన ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ చూపిన ఆప్యాయత, శుభాకాంక్షలు తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు పలు సమకాలీన అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.

## రిటైర్డ్ ఇంజనీర్లు సలహాలు ఇస్తే బెదిరింపులా..?

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కోతలు-వాతలు తప్ప ఏమీ లేవన్నారు. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ వేస్తారట. రైతులకు నీళ్లు ఇవ్వమంటే రక్తం పారిస్తామంటున్నారు. రెండు పంటలకు బోనస్ ఎగ్గొట్టారు. విద్యుత్ కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. విద్యుత్ సామర్థ్యం ఉన్నా ఉత్పత్తి చేయలేకపోతున్నారు. 7,180 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంటే 3100 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యం 33 శాతం మాత్రమే. ఎల్‌నినో వస్తుందని తెలిసినా ముందస్తు ప్రణాళిక లేదు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పారిశ్రామిక వేత్తలు, ప్రజలపై భారం పడుతోందన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

**ములుగు,జూలై 16 :** ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరునాగారం ఏజెన్సీ మండలాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ప్రజలకు ఉపయోగపడే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో అటవీశాఖ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ జిహాద్‌పై బిజెపి ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

పాతబస్తీ సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్ ఘటనే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. ఆ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న హిందూ విద్యార్థికి కల్మా, సూరా అల్-ఫాతిహాలను చదివి రావాలని హోమ్‌వర్క్‌గా ఇవ్వడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా 'కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్' అని, రేవంత్ చేసిన ఓటు బ్యాంకు, ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాల వల్లే ఇలాంటి తీవ్రవాద ఆలోచనలు ఉన్న శక్తులకు తెగింపు పెరిగిందని రాంచందర్ రావు మండిపడ్డారు. తమ బిడ్డ చేత బలవంతంగా కల్మా రాయించడాన్ని గమనించి, పాఠశాల యాజమాన్యాన్ని ధైర్యంగా నిలదీసిన ఆ చిన్నారి తల్లి సాహసాన్ని తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రాంచందర్ రావు పేర్కొన్నారు. ఇంతటి తీవ్రమైన ఉదంతం వెలుగులోకి వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ సదరు పాఠశాల యాజమాన్యంపై ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. కేవలం ఒక ముస్లిం టీచర్‌ను బాధ్యతల నుంచి తప్పిస్తే సరిపోదని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత స్కూల్ మేనేజ్‌మెంట్‌దేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో హిందువుల పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో చెప్పడానికి ఈ ఘటనే ఉదాహరణ అని రాంచందర్ రావు పేర్కొన్నారు. హిందూ విద్యార్థులు, వారి కుటుంబాల భద్రత, ఆత్మగౌరవం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కళ్లు మూసుకుని వ్యవహరిస్తోందని మండిపడ్డారు. హిందూ విద్యార్థులపై వారి మతానికి సంబంధం లేని ప్రార్థనలు, కల్మాలు బలవంతంగా రుద్దడం ఏమాత్రం సహించబోమన్నారు. కొన్ని కాన్వెంట్ స్కూళ్లలో హిందూ విద్యార్థులు బొట్టు పెట్టుకుని రాకూడదని ఒత్తిడి చేస్తూ మతాచారాలకు దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యా సంస్థలు విద్యను అందించాలే తప్ప, విద్యార్థులపై ఏ మతాన్నీ రుద్దే హక్కు ఎవరికీ లేదన్నారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ హక్కులను గౌరవించాల్సిన బాధ్యత అన్ని పాఠశాలలపై ఉందన్నారు.

## సీతారామను పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఇందిరమ్మ సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను రూపొందించారని, వాటిని పక్కనపెట్టి సీతారామ ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టు భూసేకరణ కోసం రూ.135 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించామనీ, అవసరమైన బిల్లులను సిద్ధం చేసి వెంటనే పంపాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లను ఆదేశించినట్టు తెలిపారు. **లక్షలాది ఎకరాలకు సాగునీరందించినట్టు ప్రచారం : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి** లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించినట్టు బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల గోదావరి జలాల అనుమతులు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. గత ప్రభుత్వం సాయిల్ టెస్ట్‌లు నిర్వహిం చకుండా నిర్మాణాలు చేపట్టడం వల్లే మేడిగడ్డ బ్యారేజీ సమస్యలు తలెత్తాయన్నారు. మిగిలిన బ్యారేజీల భద్రతపై కూడా నిపుణుల సూచనలు ఉన్నాయనీ, ప్రస్తుతం మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులకు సంబం ధించిన భూసేకరణలో ప్రభుత్వం నిర్ణయించిన విధానం ప్రకారం వేగంగా పరిహారం చెల్లింపులు చేస్తామని, అధికారులు ఈ అంశాన్ని ప్రాధాన్యం గా తీసుకోవాలని సూచించారు. **కరువు పరిస్థితుల్లోనూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు : మంత్రి పొంగులేటి** కరువు పరిస్థితుల్లోనూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రారంభించిన అన్ని నీటిపారుదల పనులను నిజాయితీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా నాగార్జునసాగర్, వైరా--లంకసాగర్ ప్రాజెక్టులు, ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా సాధ్యమైనంత మేరకు 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభించిన ప్రాజెక్టులను డిజైన్ మార్పుల పేరుతో ఆలస్యం చేయకుండా వేగంగా పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు దివాకర టీఎస్, అంకిత్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మొహమ్మద్ రెహానా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, సత్తుపల్లి, కల్లూరు ఏఎంసీ చైర్మెన్లు దోమ ఆనంద్ బాబు, బాగం నీరజదేవి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం సుడా చైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ వి. మోహన్ రావు, ఇరిగేషన్ సీఈలు శ్రీనివాస రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బీఎస్ఈ యుగంధర్ రావు పాల్గొన్నారు.

## బోనమెత్తిన గోల్కొండ

(మొదటి పేజీ తరువాయి)

దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉత్సవ వేదిక వద్దకు చేరుకున్న మంత్రిగారికి అర్చకులు మంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల ప్రారంభోత్స వాన్ని పురస్కరించుకుని డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ శివసత్తులతో కలిసి అమ్మవారికి తొలి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కళాకారుల కోరిక మేరకు మంత్రి సురేఖ ఈరగోల చేతిలో ధరించి, వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ రూపొందించిన ఆషాడ బోనాల ఉత్సవాల బుక్ లెట్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ ఆవిష్కరించారు. జగదాంబిక ఆలయ కమిటీకి ప్రభుత్వం తరఫున రూ. 11 లక్షల చెక్కును ఇరువురు మంత్రులు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో హైదరాబాద్ లో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల సమర్పణతో ఎల్ నినో ప్రభావం తగ్గి, భూతల్లి శాంతించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రథమ ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద దేవాలయాతో పాటు, చిన్న చిన్న దేవాలయాలకు కూడా నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

## వేర్ హౌసింగ్ సామర్థ్యం పెంపు

**హైదరాబాద్,జూలై 16:** రాష్ట్రంలో రైతులకు గోదాముల సౌకర్యాన్ని మరింత విస్తరించేం దుకు తెలంగాణ రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా రెండేండ్లలో ప్రస్తుతమున్న సామర్థ్యానికి అదనంగా మరో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్లు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలంటే వడ్డీ భారాన్ని తగ్గించుకుంటూ ఆదాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్, హాకా కార్పొరేషన్ల మేనేజింగ్ డైరెక్టర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఆధీనంలో 52 సొంత గోదాములుండగా వాటి నిల్వ సామర్థ్యం సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నులని తెలిపారు. ప్రస్తుతం ఈ గోదాముల్లో 104 శాతానికి పైగా ఆక్యుపెన్సీ నమోదై 6.33 లక్షల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ ఉన్నాయని వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పీఈజీ, ఇన్వెస్టర్ గోదాములు, అద్దె గోదాములతో కలిపి మొత్తం 524 గోదాములను ప్రస్తుతం వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 48 కొత్త గోదాముల నిర్మాణం వివిధ దశల్లో కొనసాగుతోందన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరో 32 గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామనీ, వీటి ద్వారా మరో 3.25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మొత్తంగా రాష్ట్రంలో సుమారు 15 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యాన్ని కల్పించేలా ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. ప్రతి కొత్త గోదాంపైనా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని సంస్థల పరిధిలోని గోదాముల న్నింటినీ ఒకే సమన్వయ వ్యవస్థ కింద నిర్వహించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

### యూకెతో ఆర్థిక ఒప్పందంతో

## అధిక ప్రయోజన్

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను వృద్ధి చేసామని, యుకె పారిశ్రామికవేత్తలు వీటిని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రం నుంచి యుకెకు ప్రస్తుతం రూ.3,553 కోట్ల విలువైన ఎగుమతులు మాత్రమే జరుగుతున్నాయని తెలిపారు. కొత్త ఒప్పందం వల్ల కలిగే ప్రయోజనాల వల్ల ఎగుమతులను భారీగా పెంచుకునే అవకాశం ఏర్పడిందని వివరించారు. దేశంలోని ఫార్మా ఉత్పత్తుల్లో 40 శాతం తెలంగాణాలోనే జరుగుతున్నాయని, వ్యాక్సిన్ ఎగుమతుల్లో 30 శాతం రాష్ట్రానిదేనని శ్రీధర్ బాబు తెలిపారు. విమానయాన రంగానికి అవసరమైన ప్రిసిషన్ విడిభాగాల ఉత్పత్తిలో తెలంగాణా అగ్రస్థానంలో ఉందని గుర్తు చేసారు. ప్రపంచ ప్రఖ్యాత ఏవియేషన్ సంస్థలు ఎయిర్ బస్, బోయింగ్, రోల్స్ రాయిస్, విమాన ఇంజన్ల తయారీ సంస్థ ప్రాట్ అండ్ విట్నీస్, డసో ఏవియేషన్ ఉత్పత్తి చేసే రఫేల్ విమానాల విడిభాగాల తయారీ, ఓవర్ హాలింగ్ సదుపాయాలు ఇక్కడ ఉన్నాయని తెలిపారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, సఫ్రాన్ ఏవియేషన్ సంస్థలు పరిశ్రమలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. హైదరాబాద్ లో ఫార్చ్యూన్ 500 కంపెనీలతో సహా పలు ప్రఖ్యాత సంస్థలు 350 జిసిసి కేంద్రాలను ఏర్పాటు చేసాయని చెప్పారు. యుకెకు ఎగుమతి చేయగలిగే వస్తువుల తయారీపై స్థానిక పారిశ్రామిక వేత్తలతో సమావేశం ఏర్పాటు చేసి సిఇటిఏ ఒప్పందం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఇండస్ట్రీస్ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్యకు శ్రీధర్ బాబు సూచించారు. యుకె నుంచి భారత్ పర్యటించే మేయర్ల బృందాన్ని హైదరాబాద్ ను కూడా సందర్శించేలా చూడాలని చంద్రు కె అయర్ ను మంత్రి కోరారు. అధికారులతో కలిసి యుకెను సందర్శించి అక్కడ పారిశ్రామిక, వాణిజ్య ఎకోసిస్టంను పరిశీలించాలని చంద్రు అయర్ శ్రీధర్ బాబును ఆహ్వానించారు. యుకె ప్రతినిధి బృందంలో సిద్దార్థ్ విశ్వనాథన్, నళిని రఘురామన్, ప్రవీణ్ పద్మనాభన్, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆషాఢ బోనాల సందడి

- ప్రజలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,జూలై 16 :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి, ఆధ్యాత్మిక విశ్వాసానికి అద్దం పట్టే ఈ వేడుకల ప్రారంభం సందర్భంగా నగర ప్రజలకు, భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బోనాల పండుగ సామాజిక ఐక్యతకు ప్రతీక అని కొనియాడిన ఆయన.. భక్తుల నమ్మకాలకు, సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.20 కోట్ల నిధులను కేటాయించిందని గుర్తుచేశారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. త్సవాల నిర్వహణలో భాగంగా దేవాలయాల పరిసరాల్లో పారిశుద్ధ్యం, నిరంతర తాగునీటి సరఫరా, నిరంతరాయ విద్యుత్, వైద్య సేవలతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, కట్టుదిట్టమైన భద్రత, అగ్నిమాపక సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని వేలాది ఆలయాల్లో భక్తుల రద్దీని తట్టుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ అధికారిక పర్యవేక్షణలో నేటి నుంచి ప్రారంభం కానున్న ఈ బోనాల జాతరను విజయవంతం చేసేందుకు సర్వం సిద్ధమైంది.

# అంగన్వాడీ అక్రమ బదిలీలు, పదోన్నతులు రద్దు చేయాలి

**- అక్రమాలకు పాల్పడిన అధికారులను విధుల నుంచి తొలగించాలి**





(ఏటూరునాగారం,(ములుగు జిల్లా ప్రతినిధి జూలై 16 (పీపుల్స్ న్యూస్)
ఏటూరునాగారం మండల పరిధిలోని మానసపల్లి, పాప్కాపురం అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన బదిలీలు, పదోన్నతులను వెంటనే రద్దు చేయాలని సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు గంపల శివకుమార్ డిమాండ్ చేశారు. అర్హులను పక్కనపెట్టి అనర్హులకు అవకాశాలు కల్పించిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిని విధుల నుంచి తొలగించాలని కోరారు. గురువారం మానసపల్లి అంగన్వాడీ కేంద్రం వద్ద గ్రామస్తులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలతో కలసి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంపల శివకుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందాల్సిన సేవలు, పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మానసపల్లి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ పోస్టు ఖాళీగా ఉండటంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ విషయంపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోలేదని ఆరోపించారు. అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్లు, సీడీపీఓ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని, అప్పుడప్పుడు మాత్రమే మొక్కుబడిగా కేంద్రాలను సందర్శిస్తున్నారని విమర్శించారు. అంగన్వాడి కేంద్రాలలో గ్యాస్ సిలిండర్ కి ఇవ్వాల్సిన డబ్బులు రిటైర్మెంట్ పొందిన వారి ఖాతాలో వేసుకొని నిధులు కాజేశారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయని అన్నారు. కోయగూడెం--ఎల్లాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పాప్కాపురం అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న టీచర్ లలితను నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేయడంతో ఆ కేంద్రంలో టీచర్ పోస్టు ఖాళీగా మారిందని గ్రామస్థులు ఆరోపించారు. మరో కేంద్రం టీచర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించినప్పటికీ, కేంద్రం నిర్వహణ సక్రమంగా సాగడం లేదని తెలిపారు. మానసపల్లి అంగన్వాడీ కేంద్రంలో గత రెండేళ్లుగా టీచర్ పోస్టు ఖాళీగా ఉందని, గతంలో పనిచేసిన టీచర్ పదవీ విరమణ చేసిన అనంతరం కూడా కొత్త నియామకం చేపట్టకుండా ఆయాతోనే కేంద్రాన్ని నిర్వహిస్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. దీంతో చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందాల్సిన సేవలపై ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇటీవల నందమూరి నగర్ అంగన్వాడీ కేంద్రం ఆయా బదిలీలో కూడా నిబంధనలు పాటించలేదని, స్థానికులకు అన్యాయం జరిగిందని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారాలపై తల్లుల కమిటీ, గ్రామస్థులు, దళిత--గిరిజన ప్రజాసంఘాల ప్రతినిధులు సీడీపీఓ కార్యాలయం, జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రి సీతక్కకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. మానసపల్లి అంగన్వాడీ కేంద్రంలోని ఖాళీ టీచర్ పోస్టును అధికారికంగా చూపకుండా, నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో కొందరు రాజకీయ నాయకుల అండతో నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు, పదోన్నతుల ద్వారా భర్తీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యని గంపల శివకుమార్ ఆరోపించారు. స్థానిక నిరుద్యోగ మహిళలకు అన్యాయం జరిగేలా కొందరు అధికారులు, రాజకీయ నాయకులు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో అధికారులు పర్యటించినప్పటికీ, కొన్ని కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు, పిల్లలు అందుబాటులో లేకపోవడం పర్యవేక్షణ లోపానికి నిదర్శనమని అన్నారు. జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్‌కు వాస్తవ పరిస్థితులను దాచిపెట్టి తప్పుడు సమాచారం అందిస్తున్నారని ఆరోపించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని ఖాళీలను పారదర్శకంగా భర్తీ చేయాలని, అక్రమ బదిలీలు, పదోన్నతులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే న్యాయస్థానాన్ని, ఎస్సీ--ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానిక గ్రామస్తులు, మహిళలు దళిత ప్రజా సంఘాల నాయకులు పడిదల హనుమంతు. పడిదల సతీష్. శశాంత్. అరవింద్. సతీష్. సందీప్. రామ్ చరణ్ పాల్గొన్నారు

# గ్రామ పంచాయితీలకు విద్యుత్ బిల్లుల "గ్రహణం"

- కుంటుపడుతున్న గ్రామాల అభివృద్ధి పనులు
- పంచాయతీల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలి
- పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి



మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూలై 16(పీపుల్స్ న్యూస్)
గ్రామ పంచాయతీలకు విద్యుత్ బిల్లుల "గ్రహణం" పట్టుకుని, విద్యుత్ బకాయిల మోతతో గ్రామాల అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలివేటి తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామపంచాయతీ నిధులతో పంచాయతీ పాలకవర్గం కార్మికుల వేతనాలు, విద్యుత్ బకాయిలు చెల్లించడంతోనే సరి పెట్టుకోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలతో తన లాంటి యువకులు రాజకీయాలలో చేరి ప్రజాసేవ చేద్దామనుకుంటే, నిధుల లేమితో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతున్నామన్నారు. గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందితేనే..దేశం పురోగతి చెందుతుందని తెలిపారు. పల్లె సీమలే పట్టుకొమ్మలని భావించిన తాను పోతుగల్లు గ్రామ సర్పంచ్ బరిలో నిలిచి ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందనన్నారు. అయితే గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఏమాత్రం సరిపోవడంలేదని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యుత్ బిల్లులను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కన్నవారిని పట్టించుకోకపోతే చర్యలు తప్పవు.

**- 2007 చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తాం.**
**- ఆర్ డి ఓ కే.కృష్ణవేణి.**



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 16 (పీపుల్స్ న్యూస్)
వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 ప్రకారం కన్నవారిని కొడుకులు పట్టించుకోని పక్షంలో చర్యలు తప్పవని తల్లిదండ్రులు, సీనియర్ పౌరుల పోషణ సంక్షేమ ట్రిబ్యునల్ అధికారి, ఆర్డీవో కే.కృష్ణవేణి తెలిపారు. ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన గాదె నక్షత్రారెడ్డి, జేసింతమ్మ లు తమ కుమారులు గాదె అశోక్ రెడ్డి, గాదె అబ్రహం రెడ్డి లు తాము సంపాదించిన ఆరు గుంటల స్థలాన్ని ఇరువురికి సమానంగా పంపిణీ చేసిన అనంతరం తమను పట్టించుకోవడం లేదంటూ ఫిర్యాదు చేశారని అన్నారు. ఈ క్రమంలో నక్షత్ర రెడ్డి కుమారులకు 2007 చట్టం సెక్షన్ 5 (1) ప్రకారం నోటీసులు జారీ చేయగా గత నెల 30వ తేదీన విచారణ చేయగా తల్లిదండ్రులను పట్టించుకోవడంలేదని విషయాన్ని పరిగణలోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. దీంతో 2007 చట్టం సెక్షన్ 9 (1) సెక్షన్ 4 ప్రకారం తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తి విషయంలో కొడుకులు జోక్యం చేసుకోరాదని తమ ఉత్తర్వులను పాటించని పక్షంలో చట్ట ప్రకారం కేసు నమోదు చేయబడతాయని కృష్ణవేణి తెలిపారు.

# మరీచకోట్‌కు చేరువలో ఘటన- కొనసాగుతున్న సహాయక చర్యలు-



**ఒడిశా** గురువారం ప్రారంభమైన జగన్నాథుని రథయాత్రలో అపశ్రుతి జరిగింది. యాత్ర ప్రారంభమైన కొద్దిసేపటికే తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, అనేక మంది గాయపడ్డారు. అయితే, మృతులకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో గందరగోళ పరిస్థితి నెలకొందని, ఈ నేపథ్యంలో గ్రాండ్ రోడ్ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. తొక్కిసలాట జరిగిన సమయంలో దాదాపు 120 మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడినట్లు ప్రాథమిక సమాచారం. ప్రత్యేక సహాయ యూనిట్-ా=ఖ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అస్వస్థతకు గురైన భక్తులను చికిత్స నిమిత్తం పూరీ మెడికల్ ఆసుపత్రికి తరలించాయి. పరిస్థితిని తాము నిశితంగా గమనిస్తున్నామని ఉత్సవానికి హాజరవుతున్న యాత్రికుల భద్రతను పర్యవేక్షించేందుకు అత్యవసర ప్రతిస్పందన చర్యలను ముమ్మరం చేశామని అధికారులు వెల్లడించారు.
పూరీకి చేరుకున్న 2 లక్షల మంది భక్తులుమరోవైపు, పూరీలో వార్షిక రథ యాత్రను రాజు దివ్యసింగ్ దేవ్ 'ఛెరా పహన్‌రా' కార్యక్రమాన్ని నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం వెండి పల్లకిలో ఆలయానికి చేరుకున్న రాజు రథాలపై ఆసీనులైన దేవుళ్లకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పూజారులు మంత్రోచ్చారణ చేస్తుండగా ఆయన జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్ర రథాలపై బంగారు చీపురుతో ఊడ్చే క్రతువును నిర్వహించారు. శ్రీక్షేత్ర గోవర్ధన పీఠానికి చెందిన జగద్గురు శంకరాచార్యులు దివ్య రథాలపై ఉన్న దేవతామూర్తులను దర్శించుకున్నారు. అనంతరం లక్షలాది భక్తుల జయజయ ధ్వానాల నడుమ రథయాత్ర సాగింది. స్వామివారి రథం లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. లక్షలాదిగా వచ్చిన భక్తులతో పూరీ గ్రాండ్ రోడ్డు పూర్తిగా నిండిపోయింది.ఓ వైపు జోరుగా వర్షం కురుస్తున్న దాన్ని లెక్కచెయకుండా, భగవంతుని దర్శనం కోసం దాదాపు 2లక్షల మంది భక్తులు పూరీకి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఒడిస్సీతోపాటు వివిధ కళాకారులు చేస్తున్న సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకుంటున్నాయి. బుధవారం పూరీలో ఏకంగా 143 మిల్లీ మీటర్లకు పైగా వర్షం కురిసింది. గురువారం ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అయిప్పటికీ ఉత్సవాలకు ఆటంకం కలగకుండా, రథాలు సాగే రహదారిలో నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. పూరీ గజపతి మహారాజు దివ్యసింగ్ దేవ్ సంప్రదాయబద్ధంగా బంగారు చీపురుతో రథాలను శుభ్రం చేసిన అనంతరం సాయంత్రం 4గంటలకు భక్తులు రథాల్ని లాగడం ప్రారంభించారు. రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న తీర భక్తులను ఆకట్టుకుంటోన్న జగన్నాథుని సైకత శిల్పంఇదిలా ఉండగా, పూరీ జగన్నాథుడి రథయాత్ర సందర్భంగా ప్రముఖ సైకత శిల్పి, పద్మశ్రీ అవార్డు గ్రహీత సగురువారం ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అయిప్పటికీ ఉత్సవాలకు ఆటంకం కలగకుండా, రథాలు సాగే రహదారిలో నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. పూరీ గజపతి మహారాజు దివ్యసింగ్ దేవ్ సంప్రదాయబద్ధంగా బంగారు చీపురుతో రథాలను శుభ్రం చేసిన అనంతరం సాయంత్రం 4గంటలకు భక్తులు రథాల్ని లాగడం ప్రారంభించారు. రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న తీర గస్తీ దళాలకు చెందిన 13 వేల మంది సిబ్బందిఉదర్శన్ పట్నాయక్ రూపొందించిన జగన్నాథుని సైకత శిల్పం ఆకట్టుకుంటోంది. ఈయన ఒడిశాలోని పూరీ తీరంలో జగన్నాథుడి రూపాన్ని అందంగా తీర్చిదిద్దారు. ప్రధాన శిల్పం చుట్టూ ఇసుకతో దాదాపు 100 చిన్న రథాలను రూపొందించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడమే లక్ష్యంగా ఆయన ఈ సైకత శిల్పాన్ని రూపొందించారు. ఈ కళాఖండాన్నిదాదాపు 800 ఇసుక బస్తాలను ఉపయోగించి సుమారు 2 వేల 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దారు. గుజరాత్‌లో వేలాది మంది భక్తులుఇక, గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లోని భగవాన్ జగన్నాథుని 19వ రథయాత్ర అంగరంగవైభవంగా జరుగుతోమహారాజు దివ్యసింగ్ దేవ్ సంప్రదాయబద్ధంగా బంగారు చీపురుతో రథాలను శుభ్రం చేసిన ంది. ఆషాఢ శుద్ధ విదియ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. రాజ్‌కోట్‌లోని ప్రసిద్ధ మోకాజీ సర్కిల్ వద్ద ఉన్న జగన్నాథ ఆలయం నుంచి వేలాది మధ్య భక్తుల జయజయధ్వానాల మధ్య రథయాత్ర ప్రారంభమైంది. జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్రా దేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతలు ఇచ్చారు. రథయాత్రలో అఘోర వేషధారణలోని కళాకారుల ప్రదర్శన కట్టిపడేసింది. శివుని సాంప్రదాయ వేషధారణలో మరికొంత మంది నందిపై కూర్చుని రథయాత్రను అనుసరించారు.

# కంటి వెలుగుతో వేల కుటుంబాల్లో చిరునవ్వులు...

- భూక్య జంపన్న సేవలకు ప్రజల ప్రశంసలు
- 30 వ విడత "కంటి శస్త్రచికిత్సలు విజయవంతం
- వృద్ధులు, పేదప్రజలను స్వగ్రామాలకు చేర్చిన భూక్య జంపన్న





ములుగు: వెంకటాపూర్ జిల్లా ప్రతినిధి జూలై 16( పీపుల్స్ న్యూస్ )
కంటి వెలుగుతో వేల కుటుంబాల్లో చిరునవ్వులు నింపుతున్న బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న. మరోసారి తన సేవా కార్యక్రమాలతో ప్రజల ప్రశంసలు అందుకున్నారు. పేదల ఆరోగ్యమే తన లక్ష్యమనే సంకల్పంతో ఆయన ఆధ్వర్యంలో జూలై 14న వెంకటాపురం మండల కేంద్రంలో నిర్వహించిన 30వ విడత మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఫలితాలు మరోసారి సేవాభావాన్ని చాటాయి. ఈ శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు, వృద్ధులకు నిపుణులైన వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం ఆపరేషన్కు అర్హులైన 44 మంది ప్రజలను గుర్తించి, హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సు ద్వారా తరలించి పూర్తిగా ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయించారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తికాగా, భూక్య జంపన్న స్వయంగా ఆసుపత్రికి వెళ్లి ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం గురువారం ప్రత్యేక వాహనాల్లో వారి స్వగ్రామాలకు సురక్షితంగా చేర్చే ఏర్పాట్లు చేసి, చివరి వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. వరుసగా 30 మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తూ వేలాది మంది పేదలకు కంటి వెలుగును అందిస్తున్న భూక్య జంపన్న సేవా కార్యక్రమాలు జిల్లాలో విశేష ఆదరణ పొందుతున్నాయి. ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఆయన కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలపై లబ్ధిదారులు, ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. "పేద ప్రజలకు సేవే నా లక్ష్యం" అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న భూక్య జంపన్న సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# శిశువు శ్వాసనాళంలో "పోకచెక్క" తొలగింపు

**చాకచక్యమైన చికిత్సనందించిన అంకుర ఆసుపత్రి వైద్యులు.**



హైదరాబాద్: జూలై 16 (పీపుల్స్ న్యూస్)
పునరావృతమయ్యే ఆయాసం మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో బాధపడుతున్న ఆరు నెలల శిశువు శ్వాసనాళంలో లోతుగా ఇరుక్కుపోయిన పోకచెక్కను గుర్తించి, తర్వాత, అంకుర ఆసుపత్రి వైద్యులు ఆ శిశువుకు విజయవంతంగా వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించారు. ఆ శిశువు పలుమార్లు దగ్గు, ఆయాసం ఉండి, గతంలో మూడుసార్లు ఇతర వైద్య కేంద్రాలలో ఆమెను చేర్పించినప్పటికీ ఉపయోగం లేకపోవడంతో, యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు మరియు నెబ్యులైజేషన్ థెరపీ అందించినప్పటికీ, ఆమె లక్షణాలు పునరావృతమవుతూనే ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ అనారోగ్యం నిరంతరంగా కొనసాగడం మరియు ఎటువంటి మెరుగుదల కనిపించకపోవడంతో, అంకుర ఆసుపత్రి వైద్యులు శ్వాసనాళంలో ఏదో సమస్య ఉందని అనుమానించి, బ్రాంకోస్కోపీని నిర్వహించారు. ఈ ప్రక్రియకు పీడియాట్రిక్ పల్మనాలజీ, పీడియాట్రిక్ సర్జరీ మరియు పీడియాట్రిక్ అనస్థీషియా బృందాల మధ్య సన్నిహిత సమన్వయం అవసరమైంది. బ్రాంకోస్కోపీ సమయంలో, అంకుర హాస్పిటల్స్‌కు చెందిన పీడియాట్రిక్స్, పల్మనాలజీ , అలర్జీ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీనివాస్ జక్కా, కుడి ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన వాయుమార్గమైన కుడి ప్రధాన బ్రాంకస్‌లో ఇరుక్కుపోయిన ఒక విదేశీ వస్తువును గుర్తించారు. ఆ వస్తువును విజయవంతంగా తొలగించారు మరియు తరువాత అది ఒక పోకచెక్క ముక్క అని గుర్తించారు. కుటుంబ సభ్యులతో జరిపిన తదుపరి చర్చలలో, శిశువు యొక్క అన్నయ్య కొద్దిసేపు పసికందు నోటిలో తమలపాకును పెట్టినట్లు తెలిసింది. కుటుంబానికి తెలియకుండా, ఒక చిన్న పోకచెక్క ముక్కను కూడా లోపల పెట్టగా, అది తరువాత శ్వాసనాళంలోకి వెళ్లిపోయింది. చిన్న పిల్లలలో విదేశీ వస్తువులు శ్వాసనాళంలోకి వెళ్లడం అనేది సర్వసాధారణమైనప్పటికీ, ప్రాణాంతకమైన పరిస్థితి," అని డాక్టర్ శ్రీనివాస్ జక్కా అన్నారు. "కొంతమంది పిల్లలలో స్పష్టంగా ఊపిరాడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే, మరికొందరిలో పదేపదే గురక, తగ్గని దగ్గు, లేదా సాధారణ శ్వాసకోశ వ్యాధులను పోలిన ఛాతీ ఇన్ఫెక్షన్లు వంటి లక్షణాలు కనిపించవచ్చు. సరైన చికిత్స అందించినప్పటికీ శ్వాసకోశ లక్షణాలు కొనసాగితే, అనుమానంతో వ్యవహరించడం ఎంత ముఖ్యమో ఈ కేసు స్పష్టం చేస్తుంది."ఈ ప్రక్రియ తర్వాత శిశువు శ్వాసలో గణనీయమైన మెరుగుదల కనిపించింది మరియు స్థిరమైన ఆరోగ్య పరిస్థితితో డిశ్చార్జ్ చేశారు.

# కూకట్‌పల్లి రైతు బజార్‌లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

**- ఉచితంగా క్లాత్ బ్యాగుల పంపిణీ**



**హైదరాబాద్** హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే లక్ష్యంతో కూకట్‌పల్లి రైతు బజార్‌లో తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో పనిచేస్తున్న సూపర్వైజర్లు, రైతులు, వినియోగదారులకు ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు రైతులు, వినియోగదారులకు ఉచితంగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. దీంతో కార్యక్రమానికి వచ్చిన ప్రజలు ప్రభుత్వం నిర్వహించిన్న అవగాహనా కార్యక్రమం ని ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ జిల్లా సెక్రటరీ లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, "రైతు బజార్లకు వచ్చే ప్రతి వినియోగదారు క్లాత్ బ్యాగులను వినియోగించడం అలవాటు చేసుకోవాలి. ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్, సునీల్, పరమేష్, అంజయ్య, స్వప్నతో పాటు పలువురు రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు. పర్యావరణాన్ని కాపాడాలంటే ప్లాస్టిక్‌కు స్వస్తి చెప్పి -- క్లాత్ బ్యాగులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# కుల వృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది



**రామగుండం,జులై 16 :** రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్.రాజ్ ఠాకూర్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుల వృత్తుల మేళా ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేళాలో ఏర్పాటు చేసిన వివిధ కుల వృత్తుల స్టాళ్లను సందర్శించి,సంప్రదాయ వృత్తుల ఉత్పత్తులను పరిశీలిస్తూ కళాకారులను,వృత్తిదారులను ప్రోత్సహించారు. అలాగే పూసర్ల కులానికి చెందిన స్టాల్‌ను సందర్శించి ఎమ్మెల్యేల సతీమణులకు పూసల దండలను కొనుగోలు చేసి బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య,ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, కార్పొరేషన్ చైర్మన్లు,ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది

**:- సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి.**

**:- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**రామగుండం,జులై 16 -** శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే పోలీసు శాఖలో పదోన్నతి పొందిన ప్రతి పోలీసు అధికారిపై బాధ్యత మరింత పెరుగుతుందని, అప్పగించిన విధులను సమర్థవంతంగా, నిజాయితీతో,నిబద్ధతతో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సూచించారు. ఏఎస్ఐలుగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐ లుగా పదోన్నతి పొందిన ఎ.సత్తయ్య, పి.వెంకన్న గౌడ్,ఎం.ఎ.హబీబ్ గురువారం పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వారి భుజాలపై పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పదోన్నతి పొందడం ప్రతి ఉద్యోగికి గర్వకారణమని, అయితే దానితో పాటు బాధ్యత కూడా మరింత పెరుగుతుందని అన్నారు. విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీ,క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.

# శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

- ●ప్రతి భక్తుడు ఒక మొక్కతో వచ్చి మొక్కు తీర్చుకోవాలి
- ●రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
















**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 16 (పీపుల్స్ న్యూస్)** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక రంగాల్లో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి భక్తుడు ఒక మొక్కతో వచ్చి మొక్కు తీర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనుల ప్రతిపాదనలను మ్యాప్ ద్వారా పరిశీలించి, సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క ఆలయ అభివృద్ధి పనులు ఆలయ క్షేత్ర విశిష్టత, చారిత్రక వైభవం, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా చేపట్టాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో కనిపించే నిర్మాణాలకు భిన్నంగా, మల్లూరు దేవస్థాన ప్రత్యేకతను ప్రతిబింబించే విధంగా డిజైన్లు రూపొందించాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. గోదావరి నది, చింతామణి జలధార, కొండలు, గుట్టలు, పురాతన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణలని పేర్కొన్నారు. ఇప్పటికే డబుల్ రోడ్డును అభివృద్ధి చేసినట్లు, రూ. 50 కోట్లతో రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం లభించిందని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆలయ పరిసరాల్లో ఉన్న ఉపదేవాలయాల అభివృద్ధికి కూడా అంచనాలు సిద్ధం చేసి అందజేయాలని, రాబోయే పుష్కరాల నాటికి వాటి అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చూడాలన్నారు. దేవస్థానం వద్ద నిర్మించిన ఆడిటోరియాన్ని పురావస్తు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర విశిష్టతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ క్షేత్రాన్ని సందర్శించాలనే ఆసక్తిని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారని, భవిష్యత్తులో ముఖ్యమంత్రి పర్యటనలో ఈ దేవస్థానాన్ని సందర్శించే విధంగా చూస్తామన్నారు. మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేయాలన్నారు. రాతి స్వరూపంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి విగ్రహం, చుట్టూ ఉన్న కొండలు, గుట్టలు, చింతామణి జలధార వంటి ఈ క్షేత్ర ప్రత్యేకతలను భావితరాలకు అందేలా సంరక్షించాలని అన్నారు. సమ్మక్క--సారలమ్మ వనదేవతల మాదిరిగానే వనంలో, కొండల్లో కొలువైన లక్ష్మీనరసింహస్వామి మహిమను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆలయ ప్రాంగణంలోని ప్రతి గోడ, ప్రతి రాతిపై పురాణాల్లోని ఆధ్యాత్మిక విశిష్టతను ప్రతిబింబించే కళాత్మక శిల్పాలు, రూపాలు ఉండేలా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ ఈవోకు సూచించారు. సందర్శించే ప్రతి భక్తుడికి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా పరిసరాలను తీర్చిదిద్దాలన్నారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి వసతి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంపై అధికారులు నిరంతరం ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో కొంతసేపు ధ్యానం చేసుకునేలా ఎలాంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా ఆలయ పరిసరాలను నిర్వహించాలని సూచించారు. ఆలయ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా పోలీసులు నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కొండ ప్రాంతమంతా పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రమనే భావనతో పరిరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ములుగు జిల్లాకు వచ్చే ప్రతి భక్తుడు, ప్రతి పర్యాటకుడు తప్పనిసరిగా ఒక మొక్కతో రావాలని మంత్రి పిలుపునిచ్చారు. లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సమ్మక్క--సారలమ్మ వనదేవతలు, రామప్ప దేవాలయం, బొగత జలపాతం వంటి పర్యాటక, పుణ్యక్షేత్రాలను సందర్శించే ప్రతి ఒక్కరూ తమ మొక్కు తీర్చుకునే సందర్భంగా ఒక మొక్క నాటాలని కోరారు. జామ, మామిడి వంటి పండ్ల మొక్కలను నాటడం ద్వారా అడవుల్లో నివసించే వన్యప్రాణులకు ఆహారం అందడంతో పాటు పచ్చదనం పరిరక్షించబడుతుందని తెలిపారు. అడవుల్లోని దేవస్థానాల పవిత్రతను కాపాడాలంటే అడవులు పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలని, స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీటి వనరులను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. "ఒక మొక్కతో ములుగులోకి అడుగుపెట్టండి... ఒక మొక్కతో దేవుణ్ణి దర్శించుకోండి... ఒక మొక్కతో మీ కోరికలను కోరుకోండి..." అనే సందేశాన్ని ప్రతి భక్తుడు ఆచరణలో పెట్టాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టొప్పో, డీఎఫ్‌వో వికాస్ మీనా, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జీ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- ●రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.
- ●ప్రాజెక్టుల్లో తాగునీటికి అవసరమైన నీటి మట్టాలు తప్పనిసరిగా నిర్వహించాలి.
- ●అమృత్ పథకం తాగునీటి పనులను గడువులోగా పూర్తి చేయాలి.
- ●వీబీజీఆర్ఏఎంజీ పథకంలో వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి.
- ●సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలి.
- ●సూపర్ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి.
- ●త్రాగునీరు, సీజనల్ వ్యాధులు, విద్యాశాఖ, సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్.





**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 16 (పీపుల్స్ న్యూస్)** తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులకు సూచించారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం త్రాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, విద్యాశాఖ, సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయము నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి త్రాగునీటి సరఫరా అత్యంత ప్రాధాన్యత అంశమని తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ప్రాజెక్టుల్లో తాగునీటికి అవసరమైన నీటి మట్టాలను తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో అమృత్ పథకం కింద చేపట్టిన తాగునీటి సరఫరా పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీబీజీఆర్ఏఎంజీ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పడే ప్రతి నీటి బొట్టును సంరక్షించేలా, ఇంకుడు గుంతలు, ఇతర నీటి సంరక్షణ పనులను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాలానుగుణ వ్యాధుల నివారణకు స్థానిక సంస్థలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని గ్రామాలు, పట్టణాల్లో డ్రైడే కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని, ప్రజల్లో నీటిని నిల్వ ఉంచవద్దు అనే అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. దోమల నివారణ చర్యలు, పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి విద్యార్థులకు అందించాల్సిన యూనిఫాంలలో ఒక జతను ఆగస్టు 15 నాటికి తప్పనిసరిగా పంపిణీ చేసేలా జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పలనాయుడు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ, డి ఈ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

- ●ఆగస్టు 15 నుంచి ఒంటరి మహిళలకు నూతన పింఛన్ల మంజూరు
- ●రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క













**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 16 (పీపుల్స్ న్యూస్)**

ఏజెన్సీ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని, ఆగస్టు 15వ తేదీ నుంచి ఒంటరి మహిళలకు నూతన పెన్షన్ లను అందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఏటూరు నాగారం ఐటిడిఏ కార్యాలయంలో గురువారం కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరు నాగారం ఏజెన్సీ మండలాలకు సంబంధించిన వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, దరఖాస్తుల స్థితిగతులపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖల వారీగా అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ పథకాల పంపిణీ, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితిగతులను సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకుని అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల అవసరాలు, ప్రజల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహం అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల వారీగా పేదవారి జాబితాలను సిద్ధం చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆగస్టు 15వ తేదీ నుంచి ఒంటరి మహిళలకు నూతన పింఛన్లను అందించడం జరుగుతుందని, అర్హుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు మరణించినట్లయితే వారి పేర్లను వెంటనే జాబితా నుంచి తొలగించి పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు అందుబాటులో లేని కారణంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని కోరారు.ఏజెన్సీ గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రజలు గ్రామాల్లో ఉన్న సమయాల్లోనే వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ఆరోగ్య సేవలు అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, ఆహారం, భద్రతతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంట మార్పిడిపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందుల విక్రయాలను కట్టడి చేస్తూ యూరియా సరఫరా సక్రమంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించడం హర్షణీయమైన విషయమని మంత్రి పేర్కొన్నారు.మహిళా సంఘాల సభ్యులు స్థానికంగా లభించే వనరులను వినియోగించుకుని వినూత్న జీవనోపాధి అవకాశాలను సృష్టించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దోపిడీ కేసు ఛేధించిన మియపూర్ పోలీసులు

**-నిర్మానుష్యం ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి..**

**- ప్రజలకు పోలీసుల సూచన..**




**సైబరాబాద్ కమిషనరేట్ : జూలై 16 (పీపుల్స్ న్యూస్)**

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు ప్రధాన నిందితుడు బసోడి అభిషేక్‌ను అరెస్టు చేశారు. ఈ మేరకు కూకట్‌పల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు. ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి జెప్టో డెలివరీ బాయ్ గోపాల్‌రావు నగర్ రోడ్ నెం.18 ప్రాంతంలో డెలివరీకి వెళ్తుండగా, స్కూటర్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు అతడిని అడ్డగించి దాడి చేశారు. అనంతరం చంపేస్తామని బెదిరించి అతని మొబైల్ ఫోన్‌ను అన్‌లాక్ చేయించి, బ్యాంకు ఖాతా నుంచి రూ.900 తమ ఖాతాకు బదిలీ చేయించడంతో పాటు జేబులో ఉన్న రూ.5,000 నగదును దోచుకుని పరారయ్యారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మియాపూర్ పోలీసులు ప్రత్యేక బృందాల సహాయంతో నిందితుడు బసోడి అభిషేక్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.400 నగదును స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది. పోలీసుల వివరాల ప్రకారం, బసోడి అభిషేక్‌పై గతంలో మధురానగర్, మియాపూర్, జూబ్లీహిల్స్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లలో దోపిడీ, ఇతర నేరాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సహచరులతో కలిసి రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే వారిని లక్ష్యంగా చేసుకుని దోపిడీలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. రాత్రి వేళల్లో నిర్మానుష్య ప్రాంతాల్లో ఒంటరిగా ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర పోలీస్ సహాయ నంబర్ 100కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# మట్కా, పేకాట ముఠా అరెస్టు




**హైదరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో జూలై 16 (పీపుల్స్ న్యూస్)**

మట్కా, పేకాట ముఠాను రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్ , అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి అరెస్ట్ చేసి, నగదు , మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అందిన ఖచ్చితమైన సమాచారం మేరకు, రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్ అధికారులు , అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించి ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 1) రూ. 17,740/- ల నికర నగదు, 2) 5 మొబైల్ ఫోన్లు, 3) 02 సెట్ల పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం. పాండురంగనగర్, అత్తాపూర్ కు చెందిన నరేష్ నాయక్ (30 ),. డి. సునీల్(29) , వెంకటేష్ రాథోడ్ (35), రాజు (26) ఆర్. గోపాల్ (50 ),రామ్‌జీ (42) ఎ. ప్రవీణ్ రెడ్డి(30) ,లు నిందితులు అట్టాపూర్‌లోని పాండురంగనగర్, హనుమాన్ దేవాలయం వెనుక భాగంలో గల బహిరంగ ప్రదేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేత నిషేధించబడిన పరిమితం చేయబడిన పేకాట ఆడుతూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు సమాచారం అందింది. దీనిపై సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్ అత్తాపూర్ పోలీసులు సదరు ప్రాంతానికి చేరుకుని ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల అంగీకార వాంగ్మూలం నమోదు చేసి, సొత్తును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నింధితుల నుంచి రూ.17,740 నగదు, 5 మొబైల్ ఫోన్లు , 02 సెట్ల పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాసరావు, రాజేంద్ర నగర్ డివిజన్ ఏసీపీ టి. శ్రీనివాస్ ల పర్యవేక్షణలో అత్తాపూర్ ఎస్హెచ్ఓ ఎ. సీతయ్య, రాజేంద్రనగర్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. రవి , వారి సిబ్బంది ఈ అరెస్టులను విజయవంతంగా చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి న అధికారు లను, సిబ్బందిని ఉన్నతాధికారులు ఎంతగానో అభినందించారు, వారికి తగిన పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు.

# కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఉచిత వైద్య శిబిరం

**రామగుండం,జులై 16**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్, కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీసుల సామాజిక బాధ్యతలో భాగంగా మెడీలైఫ్ హాస్పిటల్,సన్‌రైజ్ హాస్పిటల్, మంచిర్యాల వారి సహకారంతో గురువారం దేవాపూర్ పోలీసులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌లకు గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.నుదుటిపై తిలకం దిద్ది,తలపాగా చుట్టి,పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం సంప్రదాయ వాయిద్యాలు, గిరిజన సాంస్కృతిక నృత్యాల నడుమ వారిని కార్యక్రమ వేదికకు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కూడా విద్య,వైద్యం,రవాణా వంటి మౌలిక సదుపాయాలు గణనీయంగా అభివృద్ధి చెందడం ఆనందదాయకమన్నారు.గ్రామాల్లో మంచి పాఠశాలలు ఏర్పాటు కావడంతో పిల్లలు నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని,ప్రభుత్వ పాఠశాలలు కూడా మెరుగైన స్థాయిలో విద్యను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఐక్యంగా ఉంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నాయని,ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా రాకపోకలు సాగించే పరిస్థితి నెలకొందన్నారు.మహిళా సంఘాలు స్వయం




ఉపాధి, రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడం అభివృద్ధికి మంచి సంకేతమని తెలిపారు.ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలని, యువతతో పాటు కుటుంబ సభ్యులెవరూ మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మత్తు పదార్థాలు వ్యక్తిని, కుటుంబాన్ని,సమాజాన్ని నాశనం చేస్తాయని,అందరూ వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు.ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారే వాహనాలు నడపాలని,మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని సూచించారు.ఈ సూచనలను ప్రతి ఒక్కరూ పాటిస్తే కుటుంబాలు సురక్షితంగా ఉంటాయని పేర్కొన్నారు.ప్రజల భద్రత, సంక్షేమం కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎల్లప్పుడూ సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటుందని,ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరిస్తూ శాంతియుత, సురక్షిత,అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు.అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు, గ్రామస్థులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్,పల్మనాలజీ (ఊపిరితిత్తుల వైద్యం),గైనకాలజీ (స్త్రీల వైద్యం), ఆర్థోపెడిక్స్ (ఎముకలు,కీళ్ల వైద్యం),జనరల్ సర్జరీ,రేడియాలజీ,ఆప్తాల్మాలజీ (కంటి వైద్యం) విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలందించారు.అలాగే రక్తపోటు (బీపీ),రక్తంలో చక్కెర పరీక్ష (జి ఆర్ బి ఎస్ ),ఈసీజీ,పీఎఫ్‌టీఈ (ఊపిరితిత్తుల పనితీరు నిర్వహించారు.దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సమస్యలకు సలహాలు,చికిత్స పొందాలని సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రమేష్, దేవాపూర్ ఎస్‌ఐ గంగారం,కాసిపేట ఎస్‌ఐ ఆంజనేయులు,మందమర్రి ఎస్‌ఐ నరేష్,రామకృష్ణాపూర్ ఎస్‌ఐ శ్రీధర్,మెడీలైఫ్ హాస్పిటల్ వైద్యులు డా.కుమారస్వామి, డా.గౌతమ్,డా.సిరిపురం శ్రీనివాస్,డా.అభినయ్,డా. బోస్,డా.స్వాప్రిక,సన్‌రైజ్ హాస్పిటల్స్‌కు చెందిన డా. రాజ్‌కుమార్,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, గ్రామస్థులు,యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో భాధపడుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం



**ఖమ్మం జిల్లా, జూలై 16 (పీపుల్స్ న్యూస్) :**

రఘునాథపాలెం మండలం, చింతగుర్తి గ్రామంలో గత నెలలో జరిగిన ఆటో ప్రమాదంలో సున్నం రాంబాబుకు వెన్నుపూసకు బలంగా దెబ్బ తగలడంతో హాస్పిటల్ చికిత్స కొరకు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున కొందరు గ్రామ పెద్దలు సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర ఉపాధ్యక్షులు ని కలవగా ట్రస్ట్ నుంచి ఐదు వేల రూపాయల చెక్కును జిల్లా అధ్యక్షులు ద్వారా ఇవ్వగా దానిని భజన మండలి కన్వీనర్ భూక్య వెంకన్న చేతుల మీదుగా పేషెంట్ సున్నం రాంబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ ప్రెసిడెంట్ పేరపోగు భరత్ , గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పేరపోగు ఉపేందర్ , గ్రామ పెద్దల సమక్షంలో చెక్కును అందజేశారు.

# 19న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**రామగుండం,జులై 16**
సింగరేణి సేవా సమితి ఆర్జీ–1 ఆద్వర్యంలో డా: శ్రీ.విశ్వనాధ మహర్శి,ఆయుర్వేద స్పెషలిస్టు,మాత రిసెర్చి ఇనిస్టూట్,స్వచ్ఛంద సంస్థ, హైదరాబాదు వారి ఆద్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంను ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు జులై 19న ఆదివారం ఉదయం 10.00 గం.ల నుండి సాయంత్రం 6.00 గం.ల వరకు నిర్వహించబడును.ఈ ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నందు ఆయుర్వేద స్పెషలిస్టు ప్రత్యేకించి వివిధ వ్యాధులకు అనారోగ్య సమస్యలకు చర్మవ్యాధులకు,మోకాళ్ళ నొప్పులకు,గుండె దడ,బిపి,షుగర్,థైరాయిడ్, మల బద్ధకం,అజీర్ణం,పక్షవాతం,అస్తమా,స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం ఈ వైద్య శిభిరము ఉచితముగా నిర్వహించుచున్నారు. మందులకు నామ మాత్రము వెల తీసుకొనబడును. వివరములకు డా: శ్రీ.విశ్వనాధ మహర్శి అయుర్వేద స్పెషలిస్టు సెల్ నెం 9849574706 సంప్రదించగలరు.ఈ అవకాశమును సింగరేణి ఉద్యోగస్తులు మరియు వారి కుటుంబ సభ్యులు,సింగరేణి ప్రభావిత మరియు పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగించుకొనగలరు.

# రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగిద్దాం

**- ఎం.హన్మేష్**
**- సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**



**నారాయణపేట, జూలై 16 )**
ఎలాంటి అంతరాలు లేని సమ సమాజం రావాలని తన జీవితాంతం కృషిచేసిన సిపిఐ(ఎమ్ ఎల్)మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అన్మేష్ పిలుపునిచ్చారు. గురువారం కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రెండో వర్ధంతి సందర్భంగా స్థానిక భగత్ సింగ్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల తో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్మేష్ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తో స్ఫూర్తి పొంది, మనదేశంలో రైతాంగం భూస్వాముల చేత, కార్మిక వర్గం పెట్టుబడిదారుల చేత అనునిత్యం దోపిడీకి గురి అవుతున్నదని ఈ అన్యాయాలకు, అక్రమాలకు శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలని తన చిన్న వయసులోనే నిర్ణయించుకున్నాడు. తన చదువును కూడా మధ్యలో వదిలేసి ఉద్యమం బాట పట్టాడు. ఈ క్రమంలో రాజ్యం చేత అనేక నిర్బంధాలు, ప్రయివేటు గుండాల చేత బెదిరింపులు ఎదుర్కొన్నాడు అయినా ఎక్కడ చలించకుండా పేదల కోసం, కార్మిక వర్గం కోసం తన జీవితాన్ని అంకితం చేశాడు. పార్టీని ముందుకు తీసుకెళ్లడం లో తన వంతు కృషి చేశాడు. అటువంటి వ్యక్తిని మనమందరం స్ఫూర్తి గా తీసుకోని సమసమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు సలీం, కె. కాశినాథ్, బోయిన్ పల్లి రాము, ఎస్. కిరణ్ బి.యాదగిరి, పి.రామకృష్ణ, బి. నర్సింహా, భగవంతు, కొండ నర్సిములు, ఛన్నారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయి వ్యతిరేకుల్లారా ఖబర్దార్



**భువనగిరి జూలై 17**
మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ రమణ నంద మహర్షి ఆశ్రమంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి వ్యతిరేకులైన 8 మంది చేసిన విమర్శలను విని మేము చాలా బాధపడ్డాం సాయి భక్తులు సాయి దేవాలయాల నిర్వాహకులు సమర్ధవంతంగా సాయి వ్యతిరేలకు బుద్ధి చెప్పలేకపోయారని,సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి సాయి ప్రక్షాళన నిలబడి ధీటుగా శత ప్రశ్న శరసంధానం గ్రంథం రాసి సాయి వ్యతిరేకుల నోర్లను మూయించారని సిద్ధగురు ఒక్కరే ధైర్యంగా నిలబడి సాయి వ్యతిరేకులతో పోరాటం చేయడం మాకు చాలా సంతోషం అనిపించిందన్నారు.సిద్ధగురు శ్రీ రమణ నంద మహర్షి గారికి తోడుగా రక్షణగా నిలబడాలని కొంతమంది ఓయూ కాలేజీల విద్యార్థులు నిర్ణయించడం జరిగింది. అందుకే మేము సామూహికంగా మహాపీఠానికి వచ్చి శ్రీ రమణ మహర్షి వారికి మద్దతు ప్రకటిస్తున్నాం మా మద్దతును ఆమోదించాలని సభా పూర్వకంగా కోరుకుంటున్నాం ఎవరి ప్రభావానికి ఒత్తిడిలకు లోను కాకుండా మాకే మేము స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు.

# హిట్ అండ్ రన్ ప్రమాద కేసు ఛేదన

**:- సాంకేతిక ఆధారాలు,సీసీ కెమెరాల సహాయంతో**




**రామగుండం,జులై 16:-**
జులై 11న రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా నజీర్‌పల్లి పైవంతెన వద్ద రహదారి దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన జైపూర్ పోలీసులు హిట్ అండ్ రన్ కేసును ఛేదించారు.ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సీఐ నవీన్‌కుమార్,ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి,సీసీ కెమెరాల దృశ్యాలు,సాంకేతిక ఆధారాలు,స్థానిక సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.దర్యాప్తులో ప్రమాదానికి కారణమైన వాహనం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన ఝా 20్గ 0012 నంబర్ గల ఆర్టీసీ బస్సుగా గుర్తించారు.అలాగే బస్సు డ్రైవర్‌ను బెజ్జూర్‌కు చెందిన జంగిటి రాజేశ్‌గా గుర్తించారు.జంగిటి రాజేశ్ ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు,ప్రమాద సమయంలో బస్సు ఆసిఫాబాద్ నుంచి గోదావరిఖని వైపు ప్రయాణిస్తున్నట్లు,విచారణలో తన తప్పిదాన్ని ఒప్పుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని జైపూర్ ఎస్ఐ భూమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సేఫ్ సిటీతో ....మరింత భద్రత

**- సేఫ్ సిటీ ప్రాజెక్ట్ అమలుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన డీజీపీ సి.వి. ఆనంద్**



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో జూలై 16 (పీపుల్స్ న్యూస్) :**
వేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ, పెరుగుతున్న జనాభా, సాంకేతిక పరిజ్ఞాన విస్తరణతో పాటు ప్రజల భద్రతకు కొత్త సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ అత్యాధునిక సాంకేతికతతో "సేఫ్ సిటీ ప్రాజెక్ట్" ను అమలు చేస్తోంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు, పాదచారులు ప్రజలందరికీ సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.ఈ నేపథ్యంలో సేఫ్ సిటీ ప్రాజెక్టు అమలును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్, గురువారం డీజీపీ కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సాంకేతికత ఆధారంగా ... సురక్షిత నగరం దిశగా చర్యలు**

సేఫ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక సీసీటీవీ కెమెరాలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థలు వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనకు చర్యలు చేపట్టాలని డీజీపీ సూచించారు.

**మహిళల కోసం మరిన్ని మొబైల్ షీ టాయిలెట్లు**

మహిళల భద్రత, సౌకర్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తు ఇప్పటికే హైదరాబాద్ నగరంలో 12 మొబైల్ షీ టాయిలెట్లను ఏర్పాటు చేసింది. వీటికి అదనంగా మరో 12 షీ టాయిలెట్లను ఏర్పాటు చేసి మహిళలకు పరిశుభ్రమైన, సురక్షితమైన మరుగుదొడ్ల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులకు సూచించారు.

**షీ టీమ్స్, భరోసా సెంటర్ల పని తీరు భేష్...**
మహిళల భద్రత కోసం షీ టీమ్స్, భరోసా సెంటర్లు, హాక్ఐ యాప్, సేఫ్ ట్రావెల్ కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలవుతున్నాయని డీజీపీ తెలిపారు. మహిళలు భయాందోళనలు లేకుండా నగరంలో పని చేసుకునేలా పరిస్థితులు కల్పించాలని ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**నిఘా వ్యవస్థ మరింత బలోపేతం**
తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ సంయుక్తంగా అమలు చేస్తున్న సేఫ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగర భద్రతను మరింత పటిష్టం చేసేందుకు అత్యాధునిక సీసీటీవీ నిఘా వ్యవస్థను విస్తరిస్తున్నారు. ప్రాజెక్టు మొదటి దశలో మొత్తం 2,306 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 974, సైబరాబాద్‌లో 574, మల్కాజి గిరి కమిషనరేట్‌లో 758 కెమెరాలు ఏర్పాటు చేసి సమర్థవంతంగా వినియోగిస్తున్నారు.రెండో దశలో మొత్తం 862 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో హైదరాబాద్‌లో 452, సైబరాబాద్‌లో 297, మల్కాజి గిరి 113 కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు.సేఫ్ సిటీ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులకు మరింత సురక్షిత వాతావరణాన్ని కల్పించడంతో పాటు, నేరాలపై సత్వరమే చర్యలు తీసుకునేందుకు తెలంగాణ పోలీసులు సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.

**సీసీటీవీలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పూర్తి స్థాయిలో పనిచేయాలి**
నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలని డీజీపీ ఆదేశించారు.అదే విధంగా పాదచారుల భద్రత కోసం 77 ప్రాంతాల్లో పాదచారుల సిగ్నల్స్ ఉన్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన 404 ట్రాఫిక్ సిగ్నల్స్‌ను మరమ్మతులు చేసి పూర్తి స్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిజిపి జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు.

**క్యూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలులి**
ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే క్యూర్ ప్రాంతంలో ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలని, పాదచారులకు సురక్షితంగా రోడ్లు దాటే అవకాశాలు కల్పించాలని డీజీపీ సూచించారు. సేఫ్ సిటీ, మహిళల భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ నిర్మూలన వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నగరంలో అందుబాటులో ఉన్న ఆడియో ప్రచార వాహనాలను మరింత సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు.సాంకేతికత ఆధారిత పోలీసింగ్ ద్వారా నేరాలను అరికట్టడం, నేరస్థులను వేగంగా గుర్తించడం, బాధితులకు త్వరితగతిన సహాయం అందించడం వంటి అంశాల్లో తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని డీజీపీ పేర్కొన్నారు. సేఫ్ సిటీ ప్రాజెక్టు ద్వారా పోలీస్ శాఖ, జీహెచ్ఎంసీ, ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ హైదరాబాద్‌ను మరింత సురక్షితమైన, ప్రజలకు అనుకూలమైన నగరంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, డీజీ ఉమెన్ సేఫ్టీ వింగ్ చారు సిన్హా, ఐజీ పీఎల్. గజరావు భూపాల్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి , మల్కాజి గిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఫ్యూచర్ సిటీ **పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి,**
జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ శృతి ఓజా, అలాగే పోలీస్, జీహెచ్ఎంసీ, మున్సిపల్ పరిపాలన, రవాణా మరియు ఇతర సంబంధిత శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి ఆషాఢ బోనాలు











**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 16 (పీపుల్స్ న్యూస్) :**
గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి ఆషాఢ బోనాల ఉత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి బోనం సమర్పణను పురస్కరించుకుని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. గోల్కొండ కోట దిగువ భాగం నుంచి పైవరకు ఉన్న బందోబస్తును ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం జగదాంబికా మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ. తొలి బోనం రోజున తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఉత్సవాల భద్రత కోసం సుమారు 2,000 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.లంగర్‌హౌస్ చౌరస్తా నుంచి కోటలోని ఆలయం వరకు ప్రత్యేక పోలీసు బలగాలను రంగంలోకి దించినట్లు పేర్కొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆకతాయిల ఆటకట్టించేందుకు అత్యాధునిక డ్రోన్ కెమెరాలు, విస్తృతమైన సీసీటీవీ నెట్‌వర్క్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. జేబు దొంగతనాలు, గొలుసు చోరీలను అరికట్టేందుకు క్రైమ్ విభాగం ప్రత్యేక నిఘా పెంచిందని.. మహిళల భద్రత కోసం షీ–టీమ్స్ నిరంతరం గస్తీ కాస్తాయని స్పష్టం చేశారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని వివరించారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్ విభాగాలతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని.. బోనాల ఉత్సవాలను ప్రశాంతమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పర్యటనలో జాయింట్ సీపీ (ట్రాఫిక్) డి. జోయల్ డెవిస్, డీసీపీ (సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్) ఆర్. వెంకటేశ్వర్లు, గోల్కొండ జోన్ డీసీపీ జె. రాఘవేంద్ర రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించి దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలి

**రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్**













**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో జూలై 16 (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణను సాంకేతికత ఆధారిత సైబర్ పోలీసింగ్‌లో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్ అన్నారు. తెలంగాణలో సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు వేగవంతమైన సేవలు, సాంకేతిక సామర్థ్యాల పెంపు లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలోని సైబర్ ల్యాబ్, సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (గాజ), సెంట్రల్ మానిటరింగ్ యూనిట్, సోషల్ మీడియా యూనిట్, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, డిజిటల్ ఫోరెన్సిక్ యూనిట్ తదితర విభాగాలను సందర్శించి వాటి పనితీరు, సాంకేతిక సామర్థ్యాలు, దర్యాప్తు విధానాలు, ఆధునిక సాంకేతికత వినియోగాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి శిఖా గోయల్, తో పాటు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ నేరాల తాజా ధోరణులు, దర్యాప్తు విధానాలు, కృత్రిమ మేధస్సు వినియోగం, బాధితులకు అందిస్తున్న సేవలు, భవిష్యత్ కార్యాచరణపై డీజీపీకి వివరించారు. సమీక్షలో భాగంగా డీజీపీ స్వయంగా ఆధారిత సైబర్ కాల్ సెంటర్ పనితీరును పరిశీలించారు. "నేను సైబర్ మోసంలో డబ్బులు కోల్పోయాను" అని బాధితురాలు చెప్పగానే ఘా× వ్యవస్థ వెంటనే స్పందించి, ఆమెకు ధైర్యం చెబుతూ పేరు, ప్రాంతం, సమీప పోలీస్ స్టేషన్, సంఘటన వివరాలను సేకరించింది. అదే సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఆటోమేటిక్‌గా సమాచారం చేరే విధానాన్ని డీజీపీ పరిశీలించి అభినందించారు. ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు ఘా× ఆధారిత సేవలను విస్తరించాలని అధికారులకు సూచించారు.

**సైబర్ నేరాల నియంత్రణలో ఫలితాలు**

సమీక్ష సందర్భంగా అధికారులు వెల్లడించిన గణాంకాల ప్రకారం, 2025లో తెలంగాణలో సైబర్ నేరాల వల్ల రూ.1,524 కోట్ల ఆర్థిక నష్టం నమోదైనప్పటికీ, 2024తో పో లిస్తే ఆర్థిక నష్టాల్లో 20 శాతం తగ్గుదల నమోదైంది. అదే వి ధంగా సైబర్ ఫిర్యాదులు 91,369కు పరిమితమవడంతో ఫి ర్యాదుల్లో కూడా 3 శాతం తగ్గుదల నమోదైంది. నేరస్తుల ఖాతాల్లోని నిధులను నిలిపివేసే పీఓహెచ్ మొత్తం రూ.255 కోట్ల నుంచి రూ.279 కోట్లకు పెరగగా, పీఓహెచ్ శాతం 9 శాతం నుంచి 12 శాతానికి పెరగడం బాధితుల సొమ్ము రక్షణలో తెల ంగాణ సాధించిన పురోగతికి నిదర్శనమని అధికారులు వివరించారు.

**సైబర్ నేరాల్లో రికవరీ లో రికార్డు ..**

2025లో దేశవ్యాప్తంగా నమోదైన 49,620 సైబర్ ఎఫ్ఐఆర్ లలో తెలంగాణలోనే 21,639 ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. అంటే దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం సైబర్ ఎఫ్ఐఆర్ లలో 44 శాతం తెలంగాణ నుంచే నమోదయ్యాయి. దీంతో సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. అలాగే రూ.75 లక్షలకు పైగా నష్టం కలిగిన కేసుల్లో 78 శాతం, రూ.1 లక్షకు పైగా నష్టం ఉన్న కేసుల్లో 56 శాతం ఎఫ్ఐఆర్ కన్వర్షన్ రేటు నమోదు కావడం రాష్ట్ర పోలీసుల సమర్థవంతమైన చర్యలకు నిదర్శనమని అధికారులు వివరించారు.

**సైబర్ నేరాల వల్లే అత్యధిక ఆర్థిక నష్టం**

2025లో రాష్ట్రంలో నమోదైన 86,177 ప్రధాన నేరాల ఫీ×=లలో 21,639 సైబర్ నేరాలకు సంబంధించినవే. అంటే ప్రతి నాలుగు ప్రధాన నేరాల ఎఫ్ఐఆర్ లలో ఒకటి సైబర్ నేరానిదే. ఇతర ప్రధాన నేరాల వల్ల రూ.207 కోట్ల ఆర్థిక నష్టం జరగగా, సైబర్ నేరాల వల్ల రూ.1,524 కోట్ల నష్టం సంభవించింది. అంటే ఇతర ప్రధాన నేరాల కంటే దాదాపు ఏడు రెట్లు అధిక ఆర్థిక నష్టం సైబర్ నేరాల వల్లే జరుగుతోందని అధికారులు తెలిపారు.

**సైబర్ నేరాలే భవిష్యత్‌లో అతిపెద్ద సవాలు -- డీజీపీ**

సమీక్ష సమావేశం లో డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ తాను డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదట సందర్శించిన ప్రత్యేక విభాగాల్లో ఈగల్ ఒకటని, ఇప్పుడు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరును పరిశీలించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర భద్రతలో ఈ రెండు విభాగాలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. సైబర్ నేరాలు వేగంగా రూపాంతరం చెందుతున్నందున కొత్త ఆలోచనలు, కృత్రిమ మేధస్సు (ూా×), ఆధునిక సాంకేతికత, డేటా అనలిటిక్స్ వినియోగిస్తూ ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న జాతీయ పనితీరు సూచికల్లో తెలంగాణ మరింత మెరుగైన స్థానం సాధించే అవకాశం ఉందని, అందుకు సాంకేతిక వ్యవస్థలను నిరంతరం అప్‌డేట్ చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం గ్రేహౌండ్స్, ఆక్టోపస్ వంటి ప్రత్యేక బలగాల పునర్వ్యవస్థీకరణతో పాటు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో, డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన ప్రత్యేక విభాగాల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. అవసరమైతే మానవ వనరులను సమర్థంగా వినియోగించి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. ఇటీవలి కాలంలో ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్లు, ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్‌లు, డిజిటల్ ఫైనాన్షియల్ మోసాలు వేగంగా పెరుగుతున్నాయని పేర్కొన్న డీజీపీ, ఇప్పుడే వీటిని సమర్థంగా నియంత్రించకపోతే భవిష్యత్‌లో మరింత తీవ్రమైన సమస్యలు, పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. సైబర్ నేరాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయి. జీవితాంతం కూడబెట్టుకున్న పొదుపులను ఒక్క క్షణంలో కోల్పోతున్నారు. భవిష్యత్‌లో నేరాల స్వరూపం ప్రధానంగా సైబర్ నేరాల చుట్టూనే తిరుగుతుంది. అందువల్ల ప్రతి పోలీసు అధికారి సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి పట్టు సాధించి, సైబర్ నేరాలను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి" అని డీజీపీ సి.వి. ఆనంద్ సూచించారు. వేగవంతమైన స్పందన, ప్రజల్లో విస్తృత అవగాహన, సమర్థవంతమైన దర్యాప్తు ద్వారా సైబర్ నేరాల నియంత్రణలో అగ్రస్థానాన్ని నిలబెట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలు సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో వెంటనే ఫిర్యాదు చేయాలని, ఓటిపీలు, పాస్‌వర్డ్లు, బ్యాంకు వివరాలు, ఇతర ఆర్థిక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులతో పంచుకోవద్దని తెలంగాణ పోలీసులు మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సి.వి. ఆనంద్, తో పాటు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఎస్పీలు హర్షవర్ధన్, సాయి శ్రీ, డీఎస్పీలు , సీఐలు , తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా చేగుంట బస్ స్టాండ్, బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం

**- పరిశీలించిన చేగుంట ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ**




**చేగుంట, జూలై 16**

చేగుంట బస్ స్టాండ్ ఆవరణ మొత్తం గుంతలమయం గా మారి బస్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని అక్కడ ఉన్న కంట్రోల్ రూమ్ అతను మొన్న జరిగిన ఎమ్మెల్యే ప్రోగ్రాం లో చెప్పగా చేగుంట గ్రామ ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ పరిశీలించారు. బుధవారం ఉదయం స్థానికులతో కలిసి బస్ స్టాండ్‌ను అక్కడ ఉన్న మురుగు దొడ్లను, పరిశీలించిన ఆయన, ఆవరణలో అడుగడుగునా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి బస్సులు లోపలికి రావడానికి, బయటకు వెళ్లడానికి డ్రైవర్లు నానా తంటాలు పడుతున్నారని, వర్షం పడితే గుంతల్లో నీరు నిలిచి బురదమయంగా మారి ప్రయాణికులు నడవలేని పరిస్థితిని గమనించారు. గుంతల వల్ల బస్సులు తరుచూ డ్యామేజ్ అవుతున్నాయి. డ్రైవర్లు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. త్వరగా ఇవన్నీ గుంతలు పూడ్చి వేసి ప్రయాణీలకు, బస్సు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరి చేస్తామని హామీ ఇచ్చారు.

## మెదక్ జిల్లా సామాజిక కార్యకర్తకు 'ఐకానిక్ ఇండియా అవార్డు 2026'







**చేగుంట జూలై 16**

చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన మీర్ గయాసుద్దీన్ కి ఆగస్టు 15 ట్రేటయుగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రదానం చేసే ప్రతిష్టాత్మక (ది ఐకానిక్ ఇండియా అవార్డు )2026 కు మెదక్ జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త, (టి ఆర్ వి ఎస్ )మెదక్ జిల్లా ప్రెసిడెంట్ మీర్ గియ్యాసుద్దిన్ఎంపికయ్యారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం, సాధికారత కోసం ఆయన చేస్తున్న నిస్వార్థ సేవ, అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. దివ్యాంగుల హక్కులు, సమ్మిళితత్వం, సమాన అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోందని అవార్డు ప్రదాన కమిటీ పేర్కొంది. నీతి ఆయోగ్, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎం ఎస్ ఎం ఈ, మంత్రిత్వ శాఖల గుర్తింపు కలిగిన ట్రేటయుగ్ ఫౌండేషన్ , ఆస్తిత్వ ఈవెంట్స్ ఒ మీడియా సంయుక్తంగా ఈ అవార్డును అందజేశాయి. ఈ సందర్భంగా మీర్ గియ్యాసుద్దిన్ మాట్లాడుతూ, ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, దివ్యాంగుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, దివ్యాంగుల సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి ఆలయానికి కొత్త పాలకమండలి: దరఖాస్తుల స్వీకరణ



**గుమ్మడిదల, జూలై 16:** సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని గుమ్మడిదల మండలం బొంతపల్లిలోని ప్రసిద్ధ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానానికి నూతన పాలకమండలిని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఎండోమెంట్స్ (దేవాదాయ) శాఖ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ప్రక్రియలో భాగంగా, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తి గల భక్తుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 20వ తేదీలోపు సంగారెడ్డిలోని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. 1987 నాటి 'అపాయింట్‌మెంట్స్ ఆఫ్ ట్రస్టీస్ రూల్స్' ప్రకారం ఈ నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు, స్థానిక పత్రికల్లో నోటిఫికేషన్ ప్రచురించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వెల్లడించారు. భక్తులు మరియు ఆసక్తి గలవారు ఈ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



OFFICE OF THE COMMISSIONER
ENDOWMENTS DEPARTMENT, HYDERABAD

Rc.No.F4/16845/2024. Date: 15.07.2026.

Sub: Endowments Department – Sri Veerabhadra Swamy Temple, Bonthapally Village, Gummadidala Mandal, Sanga Reddy District – Constitution of Trust Board – Request for issuance of notification - Government Orders Communicated - Regarding.

Ref: Memo No.27445/Endts-II/A2/2026, Date: 15.07.2026, from the Government of Telangana, Revenue (Endowments-II) Department.

A copy of the Government Memo received vide the reference cited is herewith communicated to the Assistant Commissioner, Endowments Department, Medak, and the Executive Officer, Sri Veerabhadra Swamy Temple, Bonthapally Village, Gummadidala Mandal, Sanga Reddy District, with a request to take necessary action for publication of the said notification in a local language newspaper, as envisaged under the proviso to Rule (4) of the Appointments of Trustees Rules, 1987, and to furnish a copy of the newspaper publication to this office.

Sd /- K.Jyothi
Additional Commissioner

// F.B.O //

Deputy Commissioner (S)

Encl: As above

To:-

1. The Assistant Commissioner, Endowments Department, Medak.
2. The Executive Officer, Sri Veerabhadra Swamy Temple, Bonthapally Village, Gummadidala Mandal, Sanga Reddy District (through Sl.No.01).

Copy to:-


3. The Deputy Commissioner, Endowments Department, Hyderabad.
4. Spare.

శుక్రవారం, జులై 17, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక





# లీవ్‌లో ఉంటే ఉద్యోగం పోతుందా మెటా లేఆఫ్స్‌పై సంచలన ఆరోపణలు




మెటా (వీమ్ఖ) సంస్థకు వ్యతిరేకంగా ఆ కంపెనీకి చెందిన 26 మంది ఉద్యోగులు కాలిఫోర్నియాలోని ఓక్లాండ్ ఫెడరల్ కోర్టులో దావా వేశారు. లేఆఫ్స్ (ఉద్యోగుల తొలగింపు) ప్రక్రియలో కంపెనీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూా×) వ్యవస్థలను ఉపయోగించి మెడికల్ లీవ్, ప్రసూతి సెలవులు, ఫ్యామిలీ లీవ్‌లో ఉన్న ఉద్యోగులను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేసిందని పిటిషనర్లు ఆరోపిస్తున్నారు.
పిటిషనర్ల ప్రధాన ఆరోపణలు: 1. సాంకేతికత దుర్వినియోగం: ఉద్యోగులను తొలగించడానికి మెటా అంతర్గత ూా× సిస్టమ్స్, కీస్ట్రోక్ మానిటరింగ్, యాక్టివిటీ ట్రాకింగ్ డేటా, ూా× టోకెన్ వాడకం డ్యాష్‌బోర్డులు, అల్గారిథమిక్ పనితీరు రేటింగులను ఉపయోగించింది. 2. లీవ్ నిబంధనల ఉల్లంఘన: సెలవుల్లో ఉన్న ఉద్యోగులు సహజంగానే ఈ డిజిటల్ రేటింగులు సాధించలేరు. అయినప్పటికీ ూా× సిస్టమ్స్ ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. 3. చట్టపరమైన లోపాలు: మెడికల్, పెరెంటల్, ఫ్యామిలీ లీవ్‌లో ఉన్నవారి డేటాను విశ్లేషించేటప్పుడు, చట్టప్రకారం చేయాల్సిన వ్యక్తిగత సమీక్షను మెటా యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.దీని ఫలితంగానే మెడికల్, లేదా ఫ్యామిలీ లీవ్‌లో ఉన్న ఉద్యోగులు ఈ లేఆఫ్స్‌లో ఎక్కువగా నష్టపోయారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ దావా వేసిన 26 మంది అనామక ఉద్యోగులంతా చట్టబద్ధమైన సెలవులు తీసుకోవడంతో పాటు, వైకల్యం కారణంగా ప్రత్యేక సదుపాయాలు కూడా కోరారు. ప్రస్తుతం వీరికి లేఆఫ్ నోటీసులు అందినా, జులై 22 వరకు మెటాలోనే కొనసాగుతారు.
పెద్దసంఖ్యలో ప్రసూతి, పెరెంటల్ లీవ్‌లో ఉన్న ఉద్యోగులు:ఈ దావా వేసిన ఉద్యోగుల్లో చాలామంది ప్రెగ్నెన్సీ లేదా పెరెంటల్ లీవ్ తీసుకున్నారు. ఆ సమయంలో వారు విధుల్లో లేకపోవడంతో వారి పనితీరు సహజంగానే తక్కువగా నమోదైంది. మరికొందరు మెడికల్ లీవ్‌లో ఉన్నారు. వారిలో ఒక ఉద్యోగి తన "తీవ్రమైన ఆరోగ్య సమస్య, దివ్యాంగత్వం" గురించి తెలపగా, మెటా అధీకృత వైద్య విభాగం కూడా దాన్ని ఆమోదించింది. అయినప్పటికీ, ఒక మేనేజర్ "లీవ్ తీసుకుంటే లేఆఫ్స్‌లో సెలెక్ట్ అవుతావు" అని హెచ్చరించి, లీవ్ తీసుకోవద్దని ఒత్తిడి తెచ్చారని దావాలో పేర్కొన్నారు. అంతేకాకుండా, అతడి ఆరోగ్య పరిస్థితికి మెటా ఎలాంటి ప్రత్యేక సదుపాయాలు కల్పించలేదని కూడా ఆరోపించారు.మెటా వివరణ: దీనిపై మెటా స్పందిస్తూ ఈ వాదనల్లో వాస్తవం లేదని, అవి నిరాధారమైనవని ప్రకటించింది. ఉద్యోగుల నిర్వహణ, సంస్థాగత నిర్ణయాలు గతంలోనూ, ఇప్పుడు కూడా ూా× ద్వారా కాకుండా మానవులే తీసుకుంటున్నారని స్పష్టం చేసింది.ఇకపోతే ఈ కేసు వేసిన వారిలో దాదాపు సగంమంది సంరక్షణ లేదా గర్భధారణకు సంబంధించిన కారణాలతో సెలవులు తీసుకున్నవారే ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది మహిళలు మెటర్నిటీ లేదా ప్రెగ్నెన్సీ లీవ్‌లో ఉండగా, నలుగురు పురుషులు పేరెంటల్ లీవ్ తీసుకున్నారు. మరో మహిళా ఉద్యోగి తన కుటుంబ సభ్యుని సంరక్షణ కోసం సెలవు తీసుకుని, ఆ తర్వాత సంతాప సెలవు కూడా పొందారు.గత మే నెలలో మెటా తన మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 10 శాతం అంటే దాదాపు 8,000 మంది ఉద్యోగులను తొలగిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజా కేసుతో లేఆఫ్స్ వ్యవహారం సరికొత్త మలుపు తిరిగింది.

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!





సృష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.
మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందారట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహిస్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్రతో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య, పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!

**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# పూరీ జగన్నాథ రథయాత్ర దర్శనం మోక్షదాయకం- ఇంతటి పవిత్రత ఎందుకు వచ్చిందో తెలుసా?



ఆషాఢ మాసంలో శుక్లపక్షం విదియ రోజు జరిగే పూరీ జగన్నాథుని రథయాత్ర ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ సందర్భంగా జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రలు తమ ప్రత్యేక రథాలపై ఊరేగింపుగా గుండిచా ఆలయానికి వెళ్తారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో, స్వామివారు తన జన్మస్థానాన్ని పోలిన గుండిచా ఆలయంలో విశ్రాంతి తీసుకుంటారు. పూరీ జగన్నాథ స్వామి రథయాత్ర కళ్లారా వీక్షించిన వారికి అన్ని తీర్థయాత్రలు చేసిన ఫలం లభిస్తుందని, పునర్జన్మ లేకుండా మోక్షం పొందుతారని విశ్వాసం. అసలు పూరీ జగన్నాథుని రథయాత్రకు ఇంతటి పవిత్రత ఎలా వచ్చిందో ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఆధ్యాత్మిక సమైక్యత సూత్రం**

జగన్నాథుని రథయాత్ర భారతీయ ఆధ్యాత్మికతతో సమైక్యతా సూత్రానికి ప్రతీకగా నిలుస్తుంది. పూరీ క్షేత్రంలో జగన్నాథుని స్వామి ఆలయంలోని విగ్రహాలు రాతితో కాకుండా వేప చెక్కతో తయారు చేయబడి ఉంటాయి. ప్రతి సంవత్సరం పాత విగ్రహాల స్థానంలో నూతన విగ్రహాలను ప్రతిష్టిస్తారు. ఈ సందర్భంగా తొలగించిన పాత విగ్రహాలను జ్యోతిష్య, గ్రహగతులను అనుసరిస్తూ ఖననం చేస్తారు. పాత విగ్రహాలను తొలగించే సమయంలో ఆ విగ్రహాల నుంచి నాభి భాగాన్ని మాత్రం వేరు చేసి కొత్త విగ్రహాలకు అమరుస్తారు. ఈ విధంగా చేయడం వెనక ఒక పురాణ రహస్యం ఉంది. అదేమిటో చూద్దాం.

**పౌరాణిక గాథ**

ద్వాపర యుగాంతంలో కురుక్షేత్ర యుద్ధం ముగిసిన తర్వాత శ్రీకృష్ణుడు ద్వారకకు తిరిగి వెళ్లాడు. ఒకరోజు శ్రీకృష్ణుడు వనవిహారానికి వెళ్లి అక్కడ ఒక చెట్టు కొమ్మపై విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆ సమయంలో శబర రాజు అనే బోయవాడు శ్రీకృష్ణుని కాలి బొటనవేలిని పక్షిగా భావించి బాణాన్ని సంధించి విడిచాడు. ఆ శరాఘాతానికి శ్రీకృష్ణుడు తనువు చాలించాడు. అంతటి పరమాత్మ, అజాతశత్రువు అయిన శ్రీకృష్ణుడు ఒక సాధారణ బోయవాని బాణానికి ప్రాణాలు విడవడం అనేది నమ్మదగని విషయం అయినప్పటికీ మహాత్ములు తమ అవతారాన్ని ముగించడానికి వారంతట వారే ఇలాంటి ఘటనలు సృష్టించుకుంటారు.

**నాభిని అనుసరించిన శబర రాజు**

శ్రీకృష్ణుడు దేహత్యాగం చేసిన చేశాడన్న విషాద వార్త తెలుసుకున్న అర్జునుడు ద్వారకకు తరలి వస్తాడు. శ్రీకృష్ణునికి అంతిమసంస్కారాలు జరిపిస్తాడు. ఆ సమయంలో చితాగ్నిలో శ్రీకృష్ణుని దేహం మొత్తం దగ్ధమైనా, నాభి మాత్రం అలాగే ఉండిపోతుంది. అప్పుడు అర్జునుడు ఆ నాభి భాగాన్ని సముద్రంలో నిక్షిప్తం చేసాడు.

**మహా ప్రళయం**

శ్రీకృష్ణుని నిర్యాణం తర్వాత మహా ప్రళయం ముంచుకు వచ్చి ద్వారకా నగరం మొత్తం సముద్రంలో మునిగిపోయింది. ఆ సమయంలో అర్జునుడు సముద్రంలో దాచి ఉంచిన శ్రీకృష్ణుని నాభి సముద్ర జలాలపై తేలుతూ ఉంటుంది. శ్రీకృష్ణుని మరణానికి కారణమైన శబరరాజు సముద్రంలో తేలియాడుతున్న శ్రీకృష్ణుని నాభి భాగాన్ని గమనించి దానిని అనుసరించి వస్తాడు. అలా శబర రాజు ద్వారకా నుంచి పూరీ వరకు శ్రీ కృష్ణుని నాభిని అనుసరించి కొనసాగాడు. శబర రాజు భక్తికి మెచ్చిన శ్రీకృష్ణుడు 'ఇక్కడ నుంచి నన్ను తీసుకువెళ్లు' అని ఆదేశించాడు. శబర రాజు దైవాజ్ఞను ఆదరించాడు. తదనంతర కాలంలో పూరీలో విష్ణుభక్తుడైన ఇంద్రద్యుమ్నుడు పూరీ క్షేత్రంలో ఆలయం నిర్మించినట్లు పూరీ క్షేత్ర స్థలపురాణం ద్వారా తెలుస్తోంది.

**జన్మ సాఫల్యం**

పూరీ జగన్నాథుడు వామన రూపంలో రథంలో ఆసీనుడై ఉండగా జరిగే ఈ రథయాత్రను కనులారా చూసిన వారికి పునర్జన్మ ఉండదని ఆర్యోక్తి. ఈ విశ్వాసంతోనే ఒక్క మన దేశం నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు జగన్నాథుని రథయాత్ర వీక్షించడానికి శ్రీక్షేత్రానికి తరలి వస్తారు.

**మోక్షదాయకం – రథయాత్ర దర్శనం**

పూరీ జగన్నాథుని రథయాత్రలో పాల్గొని, పవిత్ర రథయాత్రను దర్శించడం మరియు రథాన్ని లాగడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జులై 16, గురువారం పూరీలో జరగనున్న జగన్నాథుని రథయాత్రలో మనం కూడా పాల్గొని ఆ పరమాత్మ అనుగ్రహాన్ని జగన్నాథ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చనే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# వోక్స్‌వ్యాగన్ కొత్త లగ్జరీ కార్- ధర ఎంతో తెలుసా?




భారతీయ ప్రీమియం ాఙఖ మార్కెట్లోకి వోక్స్‌వ్యాగన్ ఇండియా సరికొత్త మోడల్‌ను ప్రవేశపెట్టింది. కంపెనీ తన ఫ్లాగ్‌షిప్ మోడల్‌లో 'టైరాన్ లైఫ్' అనే కొత్త వేరియంట్‌ను అధికారికంగా విడుదల చేసింది. స్పోర్టీ లుక్ కంటే కూడా రోడ్డుపై మరింత సింప్లిసిటీ, ప్రాక్టికాలిటీని (సౌకర్యాన్ని) ఇష్టపడే కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని ఈ వేరియంట్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. అయితే టాప్ మోడల్ ఆర్-లైన్ (=ాఙఙఖ) 7-సీటర్‌గా వస్తుండగా, ఈ కొత్త టైరాన్ లైఫ్ వేరియంట్ మాత్రం 5-సీటర్ ఆప్షన్‌తో మాత్రమే లభిస్తుంది.ధర ఎంతంటే?: కంపెనీ దీని ధరను రూ. 41.99 లక్షల (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించింది. ఇది టాప్-ఎండ్ మోడల్ అయిన 'ఆర్-లైన్' (=ాఙఙఖ) వేరియంట్ కంటే ఏకంగా రూ. 5 లక్షలు తక్కువ. ధర పరంగా తక్కువగా ఉన్నప్పటికీ, ఈ లైఫ్ వేరియంట్ కూడా టాప్ ఎండ్ 'ఆర్-లైన్' మోడల్ మాదిరిగానే పటిష్టమైన బిల్డ్ క్వాలిటీ, ప్రీమియం ఫీచర్లు, పవర్‌ఫుల్ అందిస్తుంది.ఛత్రపతి శంభాజీనగర్‌లో తయారీ: వోక్స్‌వ్యాగన్, మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్?లో ఉన్న తన ప్లాంట్‌లో టైరాన్‌ను తయారు చేస్తోంది.ఎక్స్?టీరియర్ డిజైన్: టైరాన్ లైఫ్ మోడల్‌లో వోక్స్‌వ్యాగన్ తన సరికొత్త డిజైన్ లాంగ్వేజ్‌ను ఉపయోగించింది. ఇది స్పోర్టీ లుక్?లో ఉండే 'ఆర్-లైన్' కంటే చాలా క్లాసిక్, సింపుల్ అండ్ హుందాగా ఫ్రంట్ లుక్: కారు ముందు భాగంలో స్లీక్ ఎల్ఈడీ (హెడ్‌లైట్స్) ఉన్నాయి. ఇవి కారు వెడల్పు పొడవునా సాగే పూర్తి స్థాయి ఎల్ఈడీ లైట్ బార్‌తో కనెక్ట్ అయి ఉంటాయి. ఈ లైట్ బార్ మధ్యలో ఉండే ఇల్యూమినేటెడ్ 'లోగో' కారుకు మరింత ప్రీమియం లుక్‌ను ఇస్తుంది.బోల్డ్ బంపర్: బంపర్‌లో అడ్డంగా ఉండే స్లాట్లతో కూడిన వెడల్పాటి ఎయిర్ డ్యామ్ ఉంది. ఇది ఈ వాహనానికి ఒకే సమయంలో పవర్‌ఫుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌ను తెస్తుంది.సైడ్ ప్రొఫైల్: సైడ్ నుంచి చూసినప్పుడు ఈ రెగ్యులర్ టైరాన్ పొడవుగా, నిటారుగా ఉండే ాఙఖ సిల్హౌట్‌తో కనిపిస్తుంది. దీనికి స్పష్టమైన షోల్డర్ లైన్స్, స్క్వేర్ వీల్ ఆర్చెస్, రూఫ్ రైల్స్, సూక్ష్మమైన బాడీ క్లాడింగ్ ఉన్నాయి. ఈ డిజైన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి కి మరింత దృఢమైన, ఆకర్షణీయమైన రూపాన్ని ఇస్తాయి.ఇంటీరియర్ & ఫీచర్లు: దీని క్యాబిన్ 'టైరాన్ లైఫ్ ఆర్-లైన్') మాదిరిగానే ఉంటుంది. అయితే ఇందులో 'ఆర్' (=) థీమ్‌కి సంబంధించిన కొన్ని ప్రత్యేక బ్యాడ్జ్‌లు, స్పోర్టీ ఎలిమెంట్స్ మాత్రం కనిపించవు. ఈ వాహనంలో 15-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 10.25-అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, పనోరమిక్ సన్‌రూఫ్, త్రీ-జోన్ క్లైమేట్ కంట్రోల్, పవర్డ్ ఎ వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, 360-డిగ్రీ కెమెరా, 9 ఎయిర్‌బ్యాగ్‌లు, లెవల్ 2 వంటి అనేక ఫీచర్లను అందించారు.

# సులబ్ కర్మచారి కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలను అందజేయాలి

**-ఎండి రాసుద్దీన్ కొండపల్లి శ్రీనివాస్**



ఇల్లందు న్యూస్:-సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న కర్మచారి కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) అనుబంధం ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు సింగరేణి ఎస్ ఓ టు జిఎం ఎస్ ఆర్ వి ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. రాసుద్దీన్. రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సింగరేణి వ్యాప్తంగా సుమారు 200 ల కు పైగా మరుగుదొడ్లను సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థకు గత 30 సంవత్సరాల క్రితం అప్పగించింది. కోట్ల రూపాయలు ఇచ్చి మెంటనెన్స్ చేపిస్తుంది. ఈ మరుగుదొడ్ల లో పనిచేసే కర్మ చారి కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా సింగరేణి యాజమాన్యం, సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ వేతనాలు చెల్లించడం లేదని, వేతనాలు లేకపోవడంతో ఈ మరుగుదొడ్ల లలో పనిచేసే కర్మ చారి కార్మికులు అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సులబ్ కాంప్లెక్స్ కార్మికులు నిత్యావసర వస్తువు లేక పస్తులు ఉంటున్నారని కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారని,ఈ విషయాలను సింగరేణి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. సమాజంలో ఎవరూ చేయలేనటువంటి పనిచేసి అతి తక్కువ వేతనాలతో పని చేసి జీవిస్తున్న కర్మచారి కాంట్రాక్టు కార్మికులకు మూడు నెలల వేతనాలు చెల్లించకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. చట్టపరంగా రావాల్సిన ఈ ఎస్ ఐ, ఈపీఎఫ్, బోనస్, కార్మికులకు అమలు చేయడం లేదని మాది స్వచ్ఛంద సంస్థ కనుక మేము ఈ కార్మికులకు ఈఎస్ఐ చట్టం, ఈపీఎఫ్ చట్టం, అమలు చెయ్యమని సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ మొండికేస్తుందని, 32 నెలలుగా ఈ కార్మికులకు రావలసిన చట్టబద్ధమైన సౌకర్యాలను అమలు చేయడం లేదన్నారు. హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉంది గనుక మేము డి ఏ ఇవ్వలేమని సింగరేణి యాజమాన్యం తెగేసి చెప్పిందన్నారు.కార్మికులకు రావలసిన హక్కులతో హైకోర్టు లో ఉన్న కేసుకు ఏమి సంబంధం లేదని, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ కర్మచారి కార్మికుల కు రావలసిన చట్టబద్ధహక్కులు అమలు చేయకుండా అడ్డుపడుతుందని, దీనివల్ల కార్మికుల శ్రమ వృధా అవుతుందని, దోపిడికి గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం తక్షణమే పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలి. 32 నెలలుగా పెండింగ్ లో ఉన్న డి ఏ ను విడుదల చేయాలి ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్, అమలు చేయాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టు ) డిమాండ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు డి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని రెండో వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ ఆదేశంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం



ఇల్లందు న్యూస్:-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మున్సిపాలిటీ 2వ వార్డులో, మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతుల ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. 2వ వార్డులోని హనుమాన్ దేవాలయం వెనుక భాగం నుండి 1వ వార్డు సత్యనారాయణపురం వెళ్లే ప్రధాన రహదారి, బ్రిడ్జి వరకు రోడ్డు పక్కన భారీగా పెరిగిన వృక్షాలు, ముళ్లపొదలు, చెత్తాచెదారం పేరుకుపోయి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పరిస్థితిని చైర్పర్సన్ గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర ఆదేశాల మేరకు జేసీబీ యంత్రాల సహాయంతో, రహదారి ఇరువైపులా పెరిగిన వృక్షాలు, పొదలను తొలగించి, చెత్తాచెదారాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంతో రహదారి పరిశుభ్రంగా మారడంతో పాటు ప్రజల రాకపోకలకు సౌకర్యం కలిగింది,

ముఖ్యంగా వర్షాకాలంలో ప్రమాదాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినందుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, రెండవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి నేలమ్రి నాగరాజు తదితరులు పాల్గొని పనులను పర్యవేక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ నిరంతరం కృషి చేస్తున్నారని వారు అభినందనలు తెలిపారు.

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి సర్వేలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు ఏజే రమేష్





ఇల్లందు న్యూస్ :-ప్రభుత్వ దవఖానలను కార్పొరేట్ హాస్పిటల్స్ కు ధీటుగా తయారు చేయాలని,
డాక్టర్లు రాసే మందులు లేక పోవడంతో ప్రైవేట్ మెడికల్ షాప్ లలో కొనుగోలు చేస్తున్న రోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని,రెగ్యులర్ డాక్టర్ల ను సిబ్బందిని వెంటనే నియమించాలని,నత్త నడకన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలనిఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి సర్వే లో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఏజె రమేష్ ఆరోగ్య శాఖను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్లో నెలకొన్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు, జిల్లా,రాష్ట్ర సిపిఎం పార్టీ శ్రేణులు ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఏజె రమేష్ లు పాల్గొని సమస్యలపై రోగులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా వెల్లడైన సమస్యలను ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ లు మాట్లాడుతు జిల్లాలో ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రిలో నెలకొని ఉన్న సమస్యల పైన సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో అదేవిధంగా పిహెచ్సీలలో సర్వేల నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఏరియా హాస్పిటల్ లో పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానంగా మందులు కొరత ఉన్నదని డాక్టర్లు రాసిన మందులు హాస్పటల్లో దొరక్క ప్రైవేటు మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, వెంటనే అన్ని రకాల మందులను ఆస్పత్రిలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతమైన ఇల్లందు నియోజకవర్గంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అన్ని పిహెచ్సి సబ్ సెంటర్లలో ఏరియా హాస్పిటల్ ల లో మందులను అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని కోరారు. ఇల్లందు ప్రభుత్వం హాస్పిటల్ లో పేరుకి ప్రభుత్వ హాస్పిటల్ అయిన అందులో ఉన్న సిబ్బంది డాక్టర్ తో సహా కాంట్రాక్టు ఉద్యోగస్థులు అని తక్షణమే రెగ్యులర్ డాక్టర్లను సిబ్బందిని నియమించాలనివారు డిమాండ్ చేశారు. ఓపికి తగ్గ శానిటేషన్ సిబ్బంది లేకపోవడం వలన హాస్పిటల్ కి వచ్చే వారితోపాటు సిబ్బందితో సహా సరైన శానిటేషన్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే శానిటేషన్ వర్కర్లను నియమించాలని కోరారు. అంబులెన్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఖమ్మం కొత్తగూడెం జిల్లా హాస్పిటల్ కి వెళ్లేవారు ప్రైవేట్ అంబులెన్స్ లను సంప్రదించి ఆర్థికంగా నష్టపోతున్నారని,ఇల్లందు ప్రభుత్వ హాస్పటల్కు అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టీబి వ్యాధికి సంబంధించిన సిబ్బంది లేకపోవడం వలన ఖమ్మం కొత్తగూడెం పలు హాస్పిటల్స్ కి టీబీ వ్యాధిగ్రస్తులు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే ఆ సిబ్బందిని నియమించాలని అన్నారు. ఇల్లందు ఏరియా హాస్పిటల్కు ఐ సి యు, వెటిలేటర్ ల సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. నిర్మాణంలో ఉన్న వంద పడకల హాస్పిటల్ నత్త నడకన సాగుతుందని, యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. తక్షణమే మా దృష్టికి వచ్చిన అన్ని రకాల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా పోరాటలు నిర్వహిస్తామని అన్నారు.హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ కు ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా డాక్టర్ వివరణ ఇస్తూ సమస్యల పైన అవసరమైన సౌకర్యాల పైన పై అధికారులకు ప్రతి పాదనలు పంపడం జరిగిందని అన్నారు. ఈ సర్వేలో సిపిఎం ఇల్లందు మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, మండల నాయకులు తాళ్లూరు కృష్ణ, మన్యం మోహన్ రావు, సుల్తానా, ఎస్కే ఖాదర్, మాదారపు వెంకటేశ్వర్లు, ఆలేటి సంధ్య, ఏం లక్ష్మి,కొడెం బోస్,పూల్ కుమారి మరియా, మీనాక్షి, పల్లి సుజాత, గడ్డం వెంకటేశ్వర్లు, మమత,వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో స్టమక్ ఇన్ఫెక్షన్లు ఎందుకు పెరుగుతాయి? ఇలా జాగ్రత్తపడండి



వర్షాకాలం వచ్చిందంటే చాలా మంది డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించే ఎక్కువగా ఆలోచిస్తారు. కానీ ఈ కాలంలో కడుపులో ఇన్ఫెక్షన్లు, ఫుడ్ పాయిజనింగ్, కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులు కూడా గణనీయంగా పెరుగుతాయి. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇవి చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి తీవ్ర సమస్యలను కలిగించే అవకాశం ఉంది.ఆరోగ్య నిపుణులు తెలిపిన సమాచారం ప్రకారం.. వర్షాల కారణంగా నీరు నిల్వ ఉండటం, మురుగునీరు తాగునీటిలో కలవడం, అపరిశుభ్ర వాతావరణం ఏర్పడటం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు వేగంగా పెరుగుతాయి. దీంతో ఫుడ్ పాయిజనింగ్, గ్యాస్ట్రోఎంటరైటిస్, టైఫాయిడ్, కలరా, హెపటైటిస్-ఏ వంటి వ్యాధులు ఎక్కువగా కనిపిస్తాయి.కడుపులో ఇన్ఫెక్షన్లు ఎందుకు ఎక్కువ అవుతాయి?
భారీ వర్షాల వల్ల మురుగు కాలువలు పొంగిపొర్లడం, తాగునీటి వనరులు కలుషితం కావడం జరుగుతుంది. అదే సమయంలో తేమ ఎక్కువగా ఉండే వాతావరణంలో సూక్ష్మజీవులు వేగంగా పెరుగుతాయి. దీంతో ఆహారం త్వరగా పాడవుతుంది.కలుషితమైన నీరు తాగడం, బయట మూతపెట్టకుండా విక్రయించే ఆహారం తినడం, శుభ్రంగా కడగని పండ్లు, కూరగాయలు తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలాగే ఇంట్లో మిగిలిన ఆహారాన్ని సరిగా నిల్వ చేయకుండా మళ్లీ తినడం కూడా ప్రమాదకరమే.వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే కడుపు సంబంధిత వ్యాధులు
గ్యాస్ట్రోఎంటరైటిస్: విరేచనాలు, వాంతులు, కడుపు నొప్పి, డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.టైఫాయిడ్: కలుషితమైన ఆహారం, నీటి ద్వారా వ్యాపిస్తుంది. దీర్ఘకాలిక జ్వరం, అలసట, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.
కలరా: తీవ్రమైన నీళ్ల విరేచనాలు, శరీరంలో నీటి శాతం ఒక్కసారిగా తగ్గిపోవడానికి కారణమవుతుంది.హెపటైటిస్-ఏ: వైరస్ వల్ల వచ్చే ఈ వ్యాధిలో జ్వరం, వాంతులు, అలసట, కడుపు నొప్పి, కామెర్ల వంటి లక్షణాలు కనిపిస్తాయి.
ఏ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులని సంప్రదించాలి?ఈ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి.తరచుగా విరేచనాలు కావడంపదేపదే వాంతులుఅధిక జ్వరంతీవ్రమైన కడుపు నొప్పినీరసం, తల తిరగడం మూత్రం తగ్గిపోవడంఈ వ్యాధుల నుంచి ఎలా రక్షించుకోవాలి?మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటినే తాగాలి.
తాజాగా వండిన ఆహారాన్నే తీసుకోవాలి.బయట మూతపెట్టకుండా అమ్మే ఆహారం, కట్ చేసిన పండ్లు, పచ్చి సలాడ్లు తినకపోవడం మంచిది.భోజనం చేసే ముందు, తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.పండ్లు, కూరగాయలను బాగా కడిగి మాత్రమే తినాలి.మిగిలిన ఆహారాన్ని వెంటనే ఫ్రిజ్‌లో నిల్వ చేసి, అవసరమైనప్పుడు మాత్రమే వేడి చేసి తినాలి.

# ఇల్లందు నూతన జే కే ఓసి విస్తరణ పై సింగరేణి యాజమాన్యం స్పష్టమైన ప్రకటన చేయాలి

**- సారయ్య, నజీర్ అహ్మద్**



ఇల్లందు న్యూస్:-తాడిచర్ల-2 బ్లాక్ ను సింగరేణి కి కేటాయించాలని,నూతన జెకెఓసి విస్తరణ పై యాజమాన్యం స్పష్టమైన ప్రకటన చేయాలని సమస్యలు పరిష్కరించకుంటె ఆగస్టు నెలలో సమ్మె చేస్తామని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, ఇల్లందు బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో గురువారం ఉదయం ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్, సిహెచ్పి ల కార్మికుల ఫిట్ మీటింగ్ జక్కుల శ్రీనివాస్ అద్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు పాల్గొన్నారు. తొలుత ఎఐటియుసి కార్మికుల పట్ల చేస్తున్న కృషికి ఆకర్షితులైన ఏరియా వర్క్ షాప్ సీనియర్ అసిస్టెంట్ విజయ్ శ్రీనివాస్ ఏఐటీయూసీ లో చేరినారు. వారికి ఏఐటీయూసీ కేంద్ర కమిటీ డిప్యూటీ కార్యదర్శి కే సారయ్య కండువా కప్పి ఏఐటీయూసీ లోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తాడిచర్ల-2 తొలి పోరాటం ఎఐటయుసిదే అని అన్నారు. తాడిచర్ల-2 బ్లాక్ ను సింగరేణి కి కేటాయిస్తున్నట్లు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. నూతన జెకెఓసి విస్తరణ పనులపై యాజమాన్యం స్పష్టమైన ప్రకటన చేయాలని, పనులను వేగవంతం చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపట్టుతామని హెచ్చరించారు.సింగరేణి కార్మికుల న్యాయమైన 31డిమాండ్లపై సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని ఇప్పటికీ రెండు దఫాలుగా చర్చలు జరిపారని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటె అగస్టు నెలలో సమ్మె తథ్యం అని అన్నారు.మెడికల్ బోర్డు పాత పద్ధతిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి యుగేందర్, జక్కుల శ్రీనివాస్, మంగపతి రావు, విజయ్ శ్రీనివాస్, బట్టు రవి, కొంటు వీరస్వామి, విష్ణు వర్ధన్,వెంకట్ రెడ్డి, నవిన్ కుమార్, పర్వేజ్ అహ్మద్,పప్పుల రాజ్ కుమార్, మహేష్,సంతోష్ కుమార్, జాన్ మహ్మద్,సోని,లక్ష్మీ, స్వరూపా, వాలి, స్వేతా, రజనీ, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటీన్ కంటే పెప్టైడ్స్ బెటరా? అసలు నిజాలివే!



కొంతకాలం క్రితం వరకు హెల్త్ అండ్ ఫిట్‌నెస్ ప్రపంచంలో 'ప్రోటీన్' అనే పదం పెద్ద బజ్‌ను క్రియేట్ చేసింది. ప్రోటీన్ బార్లు, పౌడర్లు, స్నాక్స్‌తో మార్కెట్ నిండిపోయింది. కానీ ఇప్పుడు ఆ స్థానాన్ని 'పెప్టైడ్స్' ఆక్రమిస్తున్నాయి. బరువు తగ్గడం, మెరిసే చర్మం, దీర్ఘాయువు, కండరాల రికవరీ ఇలా అన్నింటికీ పెప్టైడ్స్ ఓ అద్భుత పరిష్కారమంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే.. ఇది తాత్కాలిక ట్రెండ్ మాత్రమే కాదని, దీని వెనుక సైన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు.శాస్త్రీయంగా చూస్తే పెప్టైడ్స్ అనేవి మన శరీరంలో సహజంగానే ఉత్పత్తయ్యే అమైనో యాసిడ్ల చిన్న గొలుసులు. ఇవి శరీరంలోని కణాలు ఒకదానితో మరొకటి కమ్యూనికేట్ చేసుకోవడానికి 'సిగ్నలింగ్ మాలిక్యూల్స్'లా పనిచేస్తాయి. కణజాలాల మరమ్మతు, రోగనిరోధక శక్తి, జీవక్రియ, ఆకలి నియంత్రణ వంటి అనేక శారీరక ప్రక్రియలను సమన్వయం చేయడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. మన శరీరం సక్రమంగా పనిచేయడానికి ఇవి అంతర్గత సహాయకులుగా నిలుస్తాయి.ప్రస్తుతం బరువు తగ్గడానికి వాడుతున్న కొన్ని రకాల ఇంజెక్షన్లలో ఉండే 'జీఎల్పీ-1' పెప్టైడ్స్ ఆకలిని నియంత్రించి, కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారిలో వీటికి ఆదరణ పెరిగింది. అలాగే వృద్ధాప్య ఛాయలను తగ్గించడానికి, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి కూడా ఇవి ఉపయోగపడతాయని పరిశోధనల్లో తేలింది.

# మా భూములు తీసుకుంటే.. మా ప్రాణాలు తీసుకున్నట్టే..

- సాగు భూములు తీసుకుంటే మేమెలా బతకాలి..
- అటావి అధికారుల తీరుపై రైతుల కన్నీటి ఆవేదన
- న్యాయం జరిగే వరకు నిరాహార దీక్ష చేస్తాం - బాధిత రైతులు

**పరిగి, జూలై 17 :** సుమారు గత 40 సంవత్స రా లుగా ఆ భూములను నమ్ముకుని, రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేసు కుంటు న్నాం. మాకున్న ఒకే ఒక్క జీవనాధారం ఆ వ్యవసాయ భూములే. ఇప్పుడు హఠాత్తుగా ఫారెస్ట్ అధికారులు వచ్చి మా భూములను స్వాధీనం చేసుకుని, చెట్లు నాటుతామంటే మేము ఎక్కడికి పోవాలి? మా పొట్ట ఎలా కొడతారు?" అంటూ వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన పోడు రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ?అధికారుల చర్యలతో తీవ్ర ఆందోళనలో ఉన్న రైతులు తమ గోడును వెళ్లగక్కారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడిన మాటలు వారి మాటల్లోనే..






**- ప్రాణాలు పోయినా సరే.. భూములు వదులుకోం - బాధిత రైతులు**

తరతరాలుగా, దాదాపు 40 ఏళ్లుగా ఈ భూమిని నమ్ముకునే బతుకుతున్నాం. మా కుటుంబాలకు తిండి పెడుతున్న జీవనాధారం ఇది. ఈ రోజు ఫారెస్ట్ అధికారులు వచ్చి బలవ తంగా మా భూములను లాక్కోవాలని చూస్తున్నారు. ఇక్కడ చెట్లు నాటేందుకు చర్యలు చేపట్టడం మా గుండెల్లో విలేసినట్టు ఉంది. మా భూములు బలవంతంగా లాక్కుంటే, మా ప్రాణాలు తీసుకున్నట్టే! మాకు చావో బతుకో ఈ భూముల్లోనే. అధికారులు మా పొలాల్లోకి వస్తే ఊరుకునేది లేదు.

**- ఎమ్మెల్యే, జిల్లా అధికారులు స్పందించి న్యాయం చెయ్యాలి..**

మేము అక్రమంగా ఏ భూమినీ ఆక్రమించలేదు. సుమారు 40 ఏళ్లుగా కష్టపడి సాగు చేసుకుంటున్న భూములు ఇవి. స్థానిక ఎమ్మెల్యే, అలాగే జిల్లా ఉన్నతా ధికారులు వెంటనే స్పందించాలి. మా పరిస్థితిని మానవత్వంతో అర్థం చేసుకుని, మా భూములు మాకే దక్కేలా న్యాయం చేయాలని చేతులు జోడించి వేడుకుంటున్నామని రైతులు మొరపెట్టుకున్నారు.

**- మా భూములు దక్కేవరకు శాంతియుత నిరాహార దీక్ష చేస్తాం..**

తమకు జరుగుతున్న అన్యాయంపై పోరాటానికి రైతులు సిద్ధమయ్యారు. అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకుని, భూములు తమకు అప్పగించేంత వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా జూలై 17, శుక్రవారం నుండి శాంతియుత నిరాహార దీక్ష చేపడుతున్నట్లు రైతులు ప్రకట ించారు. న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆపబోమని, అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ప్రత్యేక ఓటరు జాబితా పారదర్శకంగా నిర్వాంచాలి..



**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్, జూలై 17 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనల మేరకు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లతో జూమ్ సమావే శము నిర్వహించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆగష్టు 3 వ తేది వరకు ఎన్నికల కమిషన్ పోడిగించినందున ,ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మండల తహసీల్దార్లను ఆదేశించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయడం, అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడం, మార్పులు, చేర్పులు, సవరణలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటి ధృవీకరణను సమర్థవంతంగా నిర్వ హించాలని, ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు.

ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, డి ఆర్ ఓ స్వర్ణ లత , ఆర్ డి ఓ వాసుచంద్ర, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి, ఎన్నికల విభాగం సుపరి ంతెన్డెంట్ నేమత్ హాలి, మండల తహసీల్దార్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళా సంఘం బలోపేతమే నా ధ్యేయం

**- పరిగి ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు రాధికా శ్రీనివాస్**

**పరిగి, జూలై 17 :** సంఘంలోని ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, మహిళా సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తానని సారపు రాధికా శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం పరిగి ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సారపు రాధికా శ్రీనివాస్, అనంతరం ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నం దుకు పరిగి పట్టణ ఆర్యవైశ్య సంఘం పెద్దలకు, మహిళా సోదరీమణులకు, సభ్యులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘంలోని ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా



ఎదిగేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, మహిళా సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పేదలకు సహాయం చేయడం, విద్య, వైద్య రంగాల్లో సేవా కార్యక్రమాలను మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు.

గ్రూపు రాజకీయాలకు తావులేకుండా, అందరినీ కలుపుకొని సంఘాన్ని విజయపథంలో నడిపిస్తానని, పెద్దల సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు సాగుతానని భరోసా ఇచ్చారు. సంఘ కార్యకలాపాల జోరు: మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రత్యేక శిక్షణా తరగతులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని వెల్లడించారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పరిగి ఆర్యవైశ్య మహిళా సంఘం కీర్తి ప్రతిష్టలను మరింత పెంచేందుకు బాధ్యతా యుతంగా పనిచేస్తానని ఆమె తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ




**- జేఏసీ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలి**
**- జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్**

**వికారాబాద్ జూలై 17 :** జేఏసీ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ, బీసీ సంఘాల నాయకులకు పిలుపునిచ్చిన వికారాబాద్ జిల్లా జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్, కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 5న జరగబోయే జిల్లా ఆవిర్భావ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాన్ని జేఏసీ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్, ఇతర ముఖ్య నాయ కులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకు లు శ్రీనివాస్ ముదిరాజ్, రవీందర్ మహారాజ్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, లకు సమస్త రంగాలలో 90 శాతం వాటా దక్కించుకోవడం, రాజ్యాధికారమే లక్ష్యంగా గత ఏడాది (మార్చి 31, 2025న) హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ జేఏసీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. రాబోయే ఆగస్టు 05, 2026 నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే జేఏసీ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలి. వికారాబాద్ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, అభ్యుదయవాదులు, వివిధ కుల సంఘాల నాయకులు, విద్యావంతులు రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ సదస్సుకు భారీ సంఖ్యలో తరలిరావాలని జేఏసీ జిల్లా నాయకత్వం పిలుపు నిచ్చారు. ?సమస్త రంగాల్లో బహుజనుల హక్కుల సాధన కోసం, ఆత్మగౌరవ పోరాటం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు మల్లి కార్జున్, శేఖర్, నర్సింహులు, వెంకటేష్, ఎల య్య, అజయ్, శ్రీకాంత్ ఇతర ప్రజాస ంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దారుణం మహిళా స్వీపర్‌పై ఉపాధ్యాయుల దాడి..

- దాడిని ప్రోత్సహించిన ప్రిన్సిపాల్
- విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయిస్తుంటే వీడియో తీసినందుకే దాడి
- ఉపాధ్యాయులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన
- బాధిత మహిళ
- దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి - బాధితురాలు






**పరిగి, జూలై 17 :** విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయిస్తుంటే వీడియో చిత్రీకరించినందుకు కక్షప రితంగా దాడి.. విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువుల వికృత చేష్టలపై సర్వత్రా వెల్లువెత్తుతున్న విమర్శలు, ఈ దారుణమైన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలలో చోటుచేసుకుంది.సమాజంలో అత్యున్నత స్థానంలో ఉండి, విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాల్సిన ఉపాధా ్యయులు బరితెగించారు. తమ తప్పులను కప్పిపుచ్చు కోవడానికి ఒ మహిళాపై విచక్షణారహితంగా దాడికి పాల్పడి, ఉపాధ్యాయ వృత్తికే తీరని కళంకం తెచ్చారు. ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ పాఠశాలలో విజయలక్ష్మి అనే మహిళ స్వీపర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. అయితే, పాఠశాలలోని కొందరు ఉపాధ్యాయులు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులతో చాకిరీ చేయిస్తున్నారు. పసిపిల్లలతో పనులు చేయించడాన్ని గమనించిన విజయలక్ష్మి, అందుకు సంబంధించిన దృశ్యాలను తన మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించింది. ఇది గమనించిన ఉపాధ్యాయులు ఒక్కసారిగా ఆమెపై విరుచుకుపడ్డారు. బలవంతంగా ఆమె చేతిలోని ఫోన్‌ను లాక్కొని, అందులోని వీడియో సాక్ష్యాలను డిలీట్ చేసి అంతటితో ఆగకుండా ఆమెను ఈడ్చుకుంటూ ప్రిన్సిపాల్ ఛాంబర్‌లోకి తీసుకెళ్ళి దాడి చేసినట్టు ఆమె ఆరోపించింది. సహోద్యోగుల దాడి నుంచి బాధితురాలిని కాపాడాల్సిన ప్రిన్సిపాల్, అందుకు భిన్నంగా అత్యంత అమానవీయంగా ప్రిన్సిపాల్ సమక్షంలోనే నలుగురు ఉపాధ్యాయులు విజయ లక్ష్మిని చుట్టుముట్టి, మహిళ అని కూడా చూడకుండా విచక్షణారహితంగా భౌతిక దాడికి పాల్పడినట్టు విజయలక్ష్మి ఆరోపించింది. దాడిని అడ్డుకోవాల్సిన ప్రిన్సిపాల్ స్వయంగా బాధితురాలిని దుర్భాషలా డుతూ, కొడుతున్న ఉపాధ్యాయులను మరింతగా రెచ్చగొట్టిందని బాధితురాలు పేర్కొంది.

**- బాధితురాలి ఆవేదన.. పోలీసులకు ఫిర్యాదు**

ఈ క్రూరమైన దాడి తర్వాత తీవ్ర మనస్తాపానికి, గాయాలకు గురైన విజయలక్ష్మి పోలీసులను ఆశ్రయించింది. ప్రిన్సిపాల్‌తో పాటు దాడికి పాల్పడిన నలుగురు ఉపాధ్యాయులపై ఆమె పరిగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. విద్యార్థులతో బానిసల్లా పనులు చేయిస్తు వారి ఇష్టానుసారంగా వ్యవహరించడం తట్టుకోలేక వీడియో తీశాను. ఆ నిజాలు బయటపడతా యనే భయంతో నన్ను కుట్రపూరితంగా గదిలో బంధించి కొట్టడం జరిగింది. ప్రిన్సిపాల్ సీట్లో కూర్చున్న మహిళే తోటి మహిళపై దాడిని ప్రోత్సహించడం అత్యంత దారుణం. నాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి, నాకు న్యాయం చేయాలని పోలీసులను కోరిన బాధిత స్వీపర్ విజయలక్ష్మి,

**- ఉపాధ్యాయుల తీరుపై తీవ్ర విమర్శలు**

గురువులు" అని పిలుచుకునే కొందరు ఉపాధ్యాయులు ఇంతటి క్రూరత్వానికి ఒడిగట్టడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. తప్పును ఎత్తిచూపినందుకు ఒక పేద మహిళా స్వీపర్‌పై అధికార అహంకారంతో దాడి చేయడం వారి అరా చకత్వానికి పరాకాష్ట అని స్థానికులు, ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. పోలీ సులు తక్షణమే స్పందించి నిందితులైన ప్రిన్సిపాల్, ఉపా ధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్లాస్టిక్ సర్జరీపై మనందరిలో ఉన్న అపోహలు, అసలు నిజాలు.. వివరంగా చెప్పిన సీనియర్ డాక్టర్

వైద్య రంగంలో ప్లాస్టిక్ సర్జరీ ఒక విప్లవాత్మక మార్పుగా నిలిచినా నేటికీ ఈ ప్రక్రియపై ఎన్నో అనుమానాలు, అపోహలు ఉన్నాయి. కేవలం కృత్రిమ అందాల కోసమే ఈ శస్త్రచికిత్సలు చేసుకుంటారనే భ్రమలో చాలా మంది ఉండిపోతున్నారు. కానీ వాస్తవానికి ప్లాస్టిక్ సర్జరీ అనేది దెబ్బతిన్న శరీర భాగాలకు కొత్త రూపాన్ని ఇవ్వడమే కాకుండా బాధితుల్లో కోల్పోయిన ఆత్మవిశ్వాసాన్ని, జీవన ఉత్సాహాన్ని తిరిగి నింపుతుంది. అవగాహన లోపం వల్ల చాలా మంది ఈ ఆధునిక వైద్య ఫలాలను అందుకోలేకపోతున్నారు.నేటి ఆధునికాలంలో ప్లాస్టిక్ సర్జరీ అనే మాట తరచూ వినబడుతోంది. కానీ దీనిపై సమాజంలో ఎన్నో అపోహలు ప్రచారంలో ఉన్నాయి. చాలా మంది ప్లాస్టిక్ సర్జరీ అంటే కేవలం సినిమా తారలు, ధనవంతులు తమ అందాన్ని పెంచుకోవడానికి చేసే ఖరీదైన ప్రక్రియ అని మాత్రమే భావిస్తారు. కానీ వాస్తవానికి ఇది బాహ్య సౌందర్యానికి మాత్రమే పరిమితం కాదు.ప్రమాదాలు లేదా పుట్టుకతో వచ్చే లోపాల వల్ల దెబ్బతిన్న శరీర భాగాల పనితీరును పునరుద్ధరించే అద్భుతమైన వైద్య విధానం. ఈ చికిత్సల ఖర్చు, ఫలితాలు, ఇవి ఎవరికి ఉపయోగపడతాయి అనే అంశాలపై ప్రజల్లో సరైన అవగాహన లేదు. అందుకే ప్లాస్టిక్ సర్జరీకి సంబంధించిన అపోహలు, వాస్తవాలను డాక్టర్ దీపక్ కె ఎల్ గౌడ సీనియర్ కన్సల్టెంట్ నుంచి తెలుసుకుందాం..అపోహ 1: ఇది కేవలం అందాన్ని పెంచుకోవడానికే కాదు సమాధానం : ప్లాస్టిక్ సర్జరీ అనగానే కేవలం అందాన్ని పెంచుకోవడానికే అని చాలా మంది భావిస్తారు. కానీ ఇది అపోహ మాత్రమే. నిజానికి ప్లాస్టిక్ సర్జరీలో కాస్మెటిక్, రీకన్‌స్ట్రక్టివ్ ప్రక్రియలు రెండూ ఉంటాయి. కాస్మెటిక్



సర్జరీ అనేది కేవలం బాహ్య రూపాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెడితే, రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ అనేది ప్రమాదాలు, కాలిన గాయాలు, పుట్టుకతో వచ్చే లోపాలు, క్యాన్సర్ సర్జరీలు లేదా ఇతర గాయాల వల్ల దెబ్బతిన్న శరీర భాగాల పనితీరును, రూపాన్ని పునర్ధరించడానిక సహాయపడుతుంది.అపోహ 2: ప్లాస్టిక్ సర్జరీ ఫలితాలు ఎప్పుడూ నకిలీగా కనిపిస్తాయిసమాధానం : ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంటే ముఖం లేదా శరీరం కృత్రిమంగా కనిపిస్తుందని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. ఆధునిక ప్లాస్టిక్ సర్జరీ విధానాలు పూర్తిగా సహజమైన రూపానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. నేటి ఆధునాతన సాంకేతికతలు, వ్యక్తిగత అవసరాలకు తగిన చికిత్స ప్రణాళికల వల్ల ఒక వ్యక్తి సహజమైన రూపాన్ని, ప్రత్యేకతను దెబ్బతీయకుండా వారి శారీరక సౌందర్యాన్ని మరింత మెరుగుపరచడమే ఈ సర్జరీల ప్రధాన లక్ష్యం.అపోహ 3: ప్లాస్టిక్ సర్జరీ కేవలం మహిళలకు మాత్రమేసమాధానం: వాస్తవానికి ఇది అపోహ మాత్రమే. వాస్తవానికి ఈ రోజుల్లో పురుషులు కూడా ప్లాస్టిక్ సర్జరీలను, శస్త్రచికిత్స లేని సౌందర్య చికిత్సలను ఎక్కువగా ఎంచుకుంటున్నారు. పురుషుల్లో ఛాతీ పరిమాణాన్ని తగ్గించే (గైనకోమాస్టియా), లైపోసక్షన్, కనురెప్పల సర్జరీ, ముక్కు ఆకారాన్ని మార్చే రైనోప్లాస్టీ, హెయిర్ రీస్టోరేషన్ జరుగుతున్నాయి.

# కర్కాటక సంక్రాంతి వేళ సూర్యుడు దక్షిణాయానంలోకి సంచారం: రాబోయే 6 నెలల పాటు మేషం సహా ఏ రాశులకు శుభ యోగాలు?

మత విశ్వాసాల ప్రకారం, జ్యోతిష్యశాస్త్రంలో కర్కాటక సంక్రాంతిని ప్రత్యేకంగా పరిగణిస్తారు. ఈ పవిత్రమైన రోజున సూర్యుడు మిథునం నుంచి కర్కాటక రాశిలో ప్రవేశించనున్నాడు. సూర్యుడు సంచారం చేసే ప్రత్యేక కాలాన్నే కర్కాటక సంక్రాంతి అని అంటారు. మకర సంక్రాంతితో ప్రారంభమైన ఉత్తరాయణ దశ, అంటే సూర్యుని ఉత్తరాయణ ప్రయాణం, ఇప్పుడు ముగిసి, సూర్యుడు తన దక్షిణయాణాన్ని అంటే దక్షిణాయాన ప్రయాణం ప్రారంభించాడు. వచ్చే ఆరు నెలల పాటు దక్షిణయానంలోనే ఉంటాడు. ఈ కాలాన్ని 'దేవతల రాత్రి'గా పరిగణిస్తారు. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించడం, దక్షిణయానంలోకి మారడం వల్ల కొన్ని రాశుల జీవితాల్లో గణనీయమైన మార్పులు




రానున్నాయి. ఈ సంద్భంగా సూర్యుడి స్థానం మార్పుతో ఏ రాశుల వారికి ఎక్కువ ప్రయోజనాలు కలగనున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.మేష రాశి వారికి సూర్యుడు ఉత్తరాయణం నుంచి దక్షిణయానానికి సంచారం చేయడం కారణంగా శుభ ఫలితాలొచ్చే అవకాశం ఉంది. ఈ కాలంలో సూర్య భగవానుడి అనుగ్రహంతో మీ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మీ శక్తి, సామర్థ్యాలు పెరిగే అవకాశం ఉంది. మీ పనులన్నీ పూర్తి ఉత్సాం ంతో చేస్తారు.ఉద్యోగులకు కార్యాలయంలో ఉన్నతాధకారుల నుంచి మద్దతు లభిస్తుంది. వ్యాపారులకు ఈ సమయం అనుక ూలంగా ఉంటుంది. వ్యాపారులు కొత్త ప్రాజెక్టులను ప్రారం భించడానికి లేదా తమ వ్యాపారాన్ని అవకాశాలు పొందొచ్చు.

# ఇంగ్లాండ్‌ను మట్టికరిపించిన అర్జెంటీనా




ఫిఫా ప్రపంచకప్ 2026 సెమీఫైనల్‌లో అర్జెంటీనా అద్భుతం చేసింది. ఓటమి అంచుల్లో నిలిచిన దశ నుంచి ఊహించని రీతిలో పుంజుకుని, చివరి ఏడు నిమిషాల్లో రెండు గోల్స్ కొట్టి ఇంగ్లాండ్‌పై 2-1 తేడాతో చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో అర్జెంటీనా బ్లాక్‌బస్టర్ విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లగా.. సుదీర్ఘకాలం తర్వాత వరల్డ్ కప్ ఫైనల్ చేరాలనే ఇంగ్లాండ్ కల మరోసారి చెదిరిపోయింది. ఫైనల్లో అర్జెంటీనా, స్పెయిన్ తలపడనున్నాయి. మ్యాచ్ తొలి సగభాగంలో ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. మొదటి హాఫ్‌లోనే ఏకంగా 19 ఫౌల్స్ నమోదయ్యాయంటే మ్యాచ్ ఎంత ఉత్కంఠగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. అయితే, మ్యాచ్ 55వ నిమిషంలో ఇంగ్లాండ్ ఆటగాడు ఆంథోనీ గోర్డాన్ అద్భుత గోల్‌తో జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. మోర్గాన్ రోజర్స్ కుడి వైపు నుండి అందించిన సూపర్ క్రాస్‌ను గోర్డాన్ గోల్‌గా మలిచాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ పూర్తి నియంత్రణలో ఉన్నట్లు కనిపించింది. అర్జెంటీనా దాడులను ఇంగ్లాండ్ గోల్‌కీపర్ జోర్డాన్ పిక్‌ఫోర్డ్ అద్భుతమైన సేవ్‌లతో అడ్డుకున్నాడు.మ్యాచ్ ముగియడానికి కేవలం ఐదు నిమిషాల సమయం మాత్రమే ఉన్న దశలో అర్జెంటీనా ఆట స్వరూపాన్నే మార్చేసింది. 85వ నిమిషంలో ఎంజో ఫెర్నాండెజ్ డి బాక్స్ వెలుపల నుండి కొట్టిన సంచలన లాంగ్-రేంజ్ షాట్ నేరుగా గోల్ పోస్ట్‌లోకి దూసుకెళ్లి స్కోరును 1-1తో సమం చేసింది. దీంతో ఇంగ్లాండ్ ఒక్కసారిగా ఒత్తిడిలో పడిపోయింది.

ఇక 92వ నిమిషంలో (ఇంజ్యూరీ టైమ్) లియోనెల్ మెస్సీ తన మేధావితనాన్ని ప్రదర్శించాడు. మెస్సీ అందించిన క్లాసిక్ క్రాస్‌ను సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ లౌటారో మార్టినెజ్ హెడర్ ద్వారా గోల్‌గా మలిచి అర్జెంటీనాకు 2-1తో తిరుగులేని ఆధిక్యాన్ని అందించాడు. ఈ గోల్‌తో అర్జెంటీనా ఆటగాళ్లు, అభిమానులు సంబరాల్లో మునిగిపోగా.. ఇంగ్లాండ్ ఆటగాళ్లు దిగ్భ్రాంతికి గురయ్యారు. అంతటా గట్టి మార్కింగ్‌లో ఉన్నప్పటికీ, కెప్టెన్ మెస్సీ రెండు అసిస్ట్‌లతో (గోల్స్ చేయడంలో సహకారం) అర్జెంటీనాను ఒంటిచేత్తో ఫైనల్‌కు నడిపించాడు. మరో సెమీఫైనల్‌లో ఫ్రాన్స్‌ను 2-0తో ఓడించిన స్పెయిన్‌తో ఆదివారం జరిగే ఫైనల్‌లో అర్జెంటీనా తలపడనుంది. ఈ గెలుపుతో అర్జెంటీనా తన ప్రపంచ కప్ టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి కేవలం ఒకే ఒక్క విజయం దూరంలో నిలిచింది. మరోవైపు, ఇంగ్లాండ్‌కు 1966 తర్వాత మరోసారి వరల్డ్ కప్ ఫైనల్ చేరే అవకాశం తృటిలో చేజారిపోయింది.

# నీలో గొప్ప ట్యాలెంట్ ఉంది




## ● గుర్నూర్ బ్రార్ పై ఫ్యాన్స్ కామెంట్స్

ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఎట్టకేలకు విజయాన్ని అందుకుంది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో చిత్తు చిత్తుగా ఓడిన భారత జట్టు.. తొలి వన్డేలో మాత్రం ఘనవిజయాన్ని అందుకుంది. సీనియర్లు రావడంతో జట్టు బలంగా తయారైంది. మొదట బౌలర్లు ప్రతాపం చూపిస్తే.. ఆ తర్వాత బ్యాటర్లు రెచ్చిపోయారు. ఫలితంగా భారత జట్టు 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు విఫలం అయ్యారు. కోహ్లీ కేవలం 5 పరుగులు చేసి అవ్వటైతే.. రోహిత్ శర్మ 11 పరుగులు మాత్రమే చేశాడు. అయితే గిల్ (80 రిటైర్డ్ హర్ట్) జట్టుకు విజయాన్ని ఖాయం చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ గెలవడానికి ముఖ్య కారణం బౌలర్లు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ ఆరంభంలో మంచి ప్రదర్శన చేసింది. ముఖ్యంగా బెన్ డకెట్ (43) అద్భుతంగా ఆడాడు. తొలి వికెట్‌కు బెతెల్ (14)తో కలిసి 61 పరుగులు జోడించారు. ఈ దశలో ఇంగ్లండ్ 300కు పైగా పరుగులు చేస్తుందని అంతా అనుకున్నారు. అయితే ఇక్కడే మ్యాచ్ మలుపు తిరిగింది. కొత్త బౌలర్ గుర్నూర్ బ్రార్ టీమిండియాకు బ్రేక్ ఇచ్చాడు. బంతిని అందుకున్న అతడు 3 బంతుల వ్యవధిలో 2 వికెట్లు తీశాడు. 13వ ఓవర్ వేసిన బ్రార్.. మొదట జాకబ్ బెతెల్‌ను అవుట్ చేశాడు. అనంతరం డేంజరస్ ప్లేయర్ బెన్ డకెట్‌ను అవుట్ చేశాడు. దాంతో ఇంగ్లండ్ 2 పరుగుల తేడాతో రెండు వికెట్లను కోల్పోయింది. ఇక ఇక్కడి నుంచి భారత జట్టు పుంజుకుంది. ఆ వెంటనే మరో డేంజరస్ ప్లేయర్ హ్యారీ బ్రూక్‌ను బుమ్రా అవుట్ చేశాడు. అంతే ఇంగ్లండ్ వెంటవెంటనే 3 వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత కూడా ఇంగ్లండ్ క్రమం తప్పకుండా వికట్లను కోల్పోయింది. ఒక దశలో 61 పరుగులకు వికెట్ లేకుండా ఉన్న ఇంగ్లండ్.. 46 పరుగుల తేడాతో 6 వికెట్లను కోల్పోయింది.గుర్నూర్ బ్రార్ 9 ఓవర్లలో 2 వికెట్లు తీశాడు. అయితే మ్యాచ్ మధ్యలో కాస్త అతి కూడా చేశాడు. బెన్ డకెట్ నేరుగా కొట్టిన షాట్‌ను అడ్డుకున్న బ్రార్.. బంతిని డకెట్ వైపు విసిరాడు. ఆ తర్వాత బంతిని డకెట్ సిక్సర్ బాదాడు. సోషల్ మీడియాలో.. ఇలాంటి అతి పనులు చేయకు బ్రార్.. నీలో గొప్ప ట్యాలెంట్ ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# వన్డే ప్రపంచకప్‌లో సెమీస్‌కు ముందు సూపర్-7

**టీ20 ప్రపంచకప్‌లో సూపర్-8కు బదులు సూపర్-10**

**వన్డే, టి20 ప్రపంచకప్‌లలో కీలక మార్పులు**

**వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ నుంచి అమలు**

రాబోయే ఐసీసీ టోర్నీల ఫార్మాట్లలో కీలక మార్పులు చూడబోతున్నాం. 2027 వన్డే ప్రపంచకప్‌లో సెమీస్‌కు ముందు సూపర్-7 దశ జరగనుంది. 2028 టీ20 ప్రపంచకప్‌లో సూపర్-8కు బదులు సూపర్-10 నిర్వహించనున్నారు. టోర్నీలపై ఆసక్తిని జట్ల మధ్య పోటీని పెంచేందుకు ఈ నిర్ణయాలు తీసుకుంటున్నామని ఐసీసీ తెలిపింది. 2023 వన్డే ప్రపంచకప్‌లో 10 జట్లు పోటీపడగా.. వచ్చే ఏడాది 14 జట్లు తలపడనున్నాయి. 10 జట్లు నేరుగా టోర్నీకి అర్హత సాధిస్తాయి. క్వాలిఫయర్స్ ద్వారా మరో నాలుగు జట్లు ఎంపికవుతాయి. 11వ స్థానంతో ప్రపంచకప్‌నకు వచ్చే జట్టు.. నేరుగా గ్రూప్ దశలో తలపడుతుంది. 12, 13, 14వ స్థానాలతో టోర్నీకి అర్హత సాధించిన జట్లు గ్రూప్ దశకు ముందు 'సూపర్ సిరీస్' రౌండ్ ఆడతాయి. ఇందులో అగ్రస్థానం దక్కించుకున్న టీమ్ గ్రూప్ దశకు అర్హత సాధిస్తుంది. గ్రూప్ దశలో 12 జట్లు రెండు గ్రూప్‌లుగా విడిపోతాయి. ప్రతి గ్రూప్ నుంచి 3 జట్లు, మొత్తంగా నాలుగో ఉత్తమ టీమ్ సూపర్-7 దశకు చేరుకుంటాయి. అక్కడ రౌండ్ రాబిన్ పద్ధతిలో తలపడి టాప్-4లో నిలిచిన జట్లు సెమీస్‌కు చేరుకుంటాయి. సంయుక్త ఆతిథ్య దేశాలుగా దక్షిణాఫ్రికా, జింబాబ్వే నేరుగా ప్రపంచకప్‌నకు అర్హత పొందుతాయి. నమీబియా అసోసియేట్ దేశం కావడంతో అర్హత టోర్నీ ఆడాల్సివుంటుంది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే కాకుండా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 8 ఉత్తమ జట్లు టోర్నీకి అర్హత పొందుతాయి. టీ20 ప్రపంచకప్‌లో సూపర్-8 విధానానికి బదులు సూపర్-10ను ప్రవేశపెట్టింది ఐసీసీ. మొదట 20 జట్లను అయిదు గ్రూపులుగా విభజిస్తారు. ప్రతి గ్రూప్ నుంచి రెండు టీమ్‌లు సూపర్-10 దశకు చేరుకుంటాయి. ఇక్కడ అయిదేసి జట్లు రెండు గ్రూపులుగా విడిపోతాయి. ప్రతి గ్రూప్ నుంచి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు నేరుగా సెమీస్‌కు చేరుతాయి. మిగతా రెండు బెర్తుల కోసం 2వ స్థానంలో ఉన్న జట్లు ప్రత్యర్థి గ్రూప్‌లోని మూడో స్థానంలో ఉన్న టీమ్‌లను ఢీకొంటాయి. ఇందులో గెలిచిన జట్లు సెమీస్ చేరుకుంటాయి. 2028లో జరిగే టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది.




# మైదానంలో తీవ్ర ఉద్రిక్తత


## ● అర్జెంటీనా ప్లేయర్ తలపై కొట్టిన ఇంగ్లాండ్ స్టార్

ఫిఫా వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత మైదానంలో ఊహించని షాకింగ్ డ్రామా నడిచింది. అర్జెంటీనా చేతిలో 2-1 తేడాతో ఇంగ్లాండ్ ఘోర పరాజయం పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే, రెఫరీ ఫైనల్ విజిల్ వేసిన వెంటనే, మ్యాచ్‌ను గెలిచిన ఆనందంలో అర్జెంటీనా ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, ఇంగ్లాండ్ స్టార్ మిడ్‌ఫీల్డర్ జూడ్ బెల్లింగ్‌హామ్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ఓటమి భారంతో కోపంతో ఊగిపోయిన బెల్లింగ్‌హామ్, ఒక అర్జెంటీనా ఆటగాడి వద్దకు వెళ్లి అతడి తలపై కొట్టాడు. దీంతో మైదానంలో ఒక్కసారిగా ఉత్కంఠ, ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నిజానికి మ్యాచ్ చివరి నిమిషం వరకు ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య తీవ్రమైన పోటీ నడిచింది. చివరి నిమిషాల్లో కమ్ బ్యాక్ ఇచ్చిన అర్జెంటీనా.. వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. దీంతో ఇంగ్లాండ్ ఆటగాళ్లు తీవ్ర ఒత్తిడి, నిరాశకు గురయ్యారు. మ్యాచ్ ముగిశాక అర్జెంటీనా ఆటగాళ్ల సంబరాలు స్లెడ్జింగ్ బెల్లింగ్‌హామ్‌కు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించినట్లు తెలుస్తోంది. దీంతో సహనం కోల్పోయిన జూడ్.. అర్జెంటీనా ఆటగాడు బార్కో తలపై కొట్టాడు. బార్కో ఏదో అన్న తర్వాతే జూడ్.. కొట్టినట్లు తెలుస్తోంది. ఇది జరిగిన వెంటనే అర్జెంటీనా ఆటగాళ్లు వెంటనే బెల్లింగ్‌హామ్‌ను చుట్టుముట్టారు. దాంతో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య పెద్ద ఎత్తున తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. మైదానంలో వాతావరణం మరింత వేడెక్కడంతో వెంటనే మిగతా




ఆటగాళ్లు.. కగలజేసుకుని, ఇద్దరికీ సర్ది చెప్పారు. ఇక ఇదే మ్యాచులో మెస్సీతోనూ ఓ దశలో ఇంగ్లాండ్ స్టార్ బెల్లింగ్‌హామ్ వాగ్వాదానికి దిగాడు. క్రికెట్‌లో భారత్, పాక్ మ్యాచ్ అంటే ఎంత క్రేజ్ ఉంటుందో.. ఫిఫా ప్రపంచకప్‌లోనూ అర్జెంటీనా, ఇంగ్లాండ్ మ్యాచ్‌కు అంతే క్రేజ్ ఉంది. ఫాక్ లాండ్ దీవుల కోసం 1982లో ఈ రెండు దేశాల మధ్య సుమారు 74 రోజుల పాటు ఘర్షణ జరిగింది. ఇంగ్లాండ్ పైచేయి సాధించడంతో.. అర్జెంటీనా సంధి కుదుర్చుకుంది. ఈ ఘర్షణల్లో ఇరు దేశాలకు చెందిన సుమారు 900 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇది గుర్తుపెట్టుకున్న అర్జెంటీనా ఆటగాళ్లు మ్యాచ్ తర్వాత 'ఫాక్ లాండ్స్ అర్జెంటీనాదే' అని రాసి ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించడం గమనార్హం. దీంతో ఈ విషయంపై ఇప్పటికీ రెండు దేశాల మధ్య వైరం కొనసాగుతోందని స్పష్టమైంది.

# ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో మెస్సీ సరికొత్త రికార్డులు



హైదరాబాద్ : అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో 10 గోల్స్‌కు అసిస్ట్‌లు నమోదుచేసిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పారు. దీంతో అతని మొత్తం అసిస్ట్‌ల సంఖ్య 12కు చేరింది. ఇంగ్లాండ్‌పై అర్జెంటీనా సాధించిన ఫిఫా ప్రపంచకప్ 2026 సెమీఫైనల్ విజయంలో రెండు అసిస్ట్‌లు అందించడంతో మెస్సీ ఈ మైలురాయిని చేరుకొన్నాడు. 1966 నుంచి ప్రపంచకప్ చరిత్రలో మరే ఇతర ఆటగాడు 8 కంటే ఎక్కువ అసిస్ట్‌లు చేయలేదు.

శుక్రవారం, జూలై 17, 2026 | పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# నా ఫోటోలు తీయకండి ప్లీజ్: మౌనీరాయ్



బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఇటీవల ముంబయిలో ఫొటోగ్రాఫర్లపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చి కారు ఎక్కిన తర్వాత కూడా ఆమెను కారు అద్దంలో నుంచి కెమెరామెన్‌లు క్లిక్ చేశారు. దీంతో మౌనీరాయ్ వాళ్లను వారించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు విమర్శలు కురిపించారు. దీనిపై తాజాగా ఆమె వివరణ ఇస్తూ పోస్ట్ పెట్టారు. 'నాకు ఫొటోగ్రాఫర్లంటే చాలా గౌరవం ఉంది. కానీ, దయచేసి నన్ను ఫొటోలు తీయకండి. నేను చాలా రోజుల నుంచి మిమ్మల్ని పిలవడం లేదు. ఇకపై కూడా పిలవను. నాకోసం ఎప్పుడూ రాకండి. మీపై గౌరవంతోనే ఈ మాటలు చెబుతున్నా' అని నటి పేర్కొన్నారు. అయితే, కొద్దిసేపటికే ఆమె ఈ పోస్ట్‌ను డిలీట్ చేసినప్పటికీ.. ఆ స్క్రీన్‌షాట్‌లు వైరల్ అయ్యాయి. కొందరు ఆమెను ట్రోల్ చేస్తుండగా.. సెలబ్రిటీలకు కూడా వ్యక్తిగత గోప్యత ఉంటుందని మరికొందరు నెటిజన్లు నటికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం మౌనీ రాయ్ 'విశ్వంభర'లో ఓ ప్రత్యేకపాటతో అలరించనున్నారు. ఇందులో చిరు సరసన స్పెషల్ సాంగ్ చేశారు. దీంతో పాటు భండార్కర్ దర్శకత్వంలో రాబోతున్న 'ది వైవ్స్' చిత్రంలో నటిస్తున్నారు.

--------------

# ప్రభాస్ ఫౌజీ డిసెంబర్ 3న

## రిలీజ్ డేట్‌తో పాటు పోస్టర్ విడుదల




ప్రభాస్ హీరోగా వస్తోన్న ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫౌజీ' సినిమా కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ వారికి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించింది. డిసెంబర్ 3న 'ఫౌజీ' విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్ పంచుకుంది. 'అజ్ఞాతపర్వం ముగిసింది.. ఇక తిరుగుబాటు మొదలైంది..' అంటూ పంచుకున్న ఆ పోస్టర్‌లో '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కన్పించాడు. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ చివరి దశలో ఉంది. 75 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో మరో మూడు యాక్షన్ ఘట్టాలతో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉంది. ఇక ఈ సినిమా నుంచి త్వరలోనే ఓ లిరికల్ సాంగ్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 'సీతారామం' తర్వాత ఫౌజీ కథను రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టిందని గతంలో హను రాఘవపూడి తెలిపారు. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మహాప్రభు జగన్నాథ్ విడుదలపై స్టే

## నేడు విచారించనున్న సుప్రీం కోర్టు




ఎ లీ యానిమేషన్స్ సంస్థ నిర్మించిన మహాప్రభు జగన్నాథ్ చిత్రాన్ని శుక్రవారం రిలీజ్ చేయాల్సి ఉన్నది. కానీ ఆ ఫిల్మ్ రిలీజ్‌పై ఒడిశా హైకోర్టు స్టే విధించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ఇవాళ వెల్లడించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనాతో కూడిన ధర్మాసనం ఈ కేసులో అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. తక్షణమే ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోరారు. యానిమేషన్ ఫిల్మ్‌లో జగన్నాథుడి పాత్రను చిత్రీకరించిన విధానంపై న్యాయ సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని ఒడిశా హైకోర్టు తన తీర్పులో చెప్పింది. మహేశ్ కుమార్ సాహూ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు తాత్కాలిక ఆదేశాలు ఇస్తూ సినిమా రిలీజ్‌పై స్టే విధించింది. పిల్ దాఖలు చేసిన వారిలో పూరి ఆచార్య డాక్టర్ ప్రమోద్ కుమార్, ఉమాశంకర్ ఆచార్య కూడా ఉన్నారు. ఒడిశాలో చిత్ర ప్రదర్శన ఆపేయాలని, ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ ఇచ్చిన సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఒడిశా కోర్టులో పిటీషన్ వేశారు. చిత్రంలో జగన్నాథుడి బాల్యం, డైలాగ్‌లు, సాహసాలు, యుద్ధ సన్నివేశాలు చూపించిన తీరును తప్పుపట్టారు. ఆ సన్నివేశాలన్నీ స్కంద పురాణం, బ్రహ్మ పురాణం, సనాతన ఆలయ సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు పిటీషన్‌లో అభ్యంతరాలు తెలిపారు.

# నన్ను ధైర్యంగా నిలబెట్టింది నా భార్యనే : అఖిల్

మూడేళ్లుగా ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నానని.. తన భార్య జైనబ్ వెన్నంటే ఉండి ధైర్యాన్ని ఇచ్చిందన్నారు నటుడు అఖిల్. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'లెనిన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరులో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి కృతజ్ఞతలు చెప్పిన అఖిల్ తన కుటుంబం గురించి మాట్లాడారు. నేను జైనబ్‌ను ఇంట్లో బంగారు తల్లి అని పిలుస్తాను. మూడేళ్లుగా నేను బాధలో ఉన్నప్పుడు నా పక్కనే ఉంటూ నన్ను ఎంతో సపోర్ట్ చేసింది. నాకు గైడ్‌లా ఉంటూ ధైర్యాన్నిచ్చింది. ఇక, లెనిన్ విడుదలైన అనంతరం జరిగిన ఈవెంట్‌లో నేను నాన్నను హగ్ చేసుకున్నాను. అందులోనే నేను పదేళ్లుగా దాచుకున్న ఎమోషన్స్ అన్నీ బయటకు వచ్చాయి. ఇన్నేళ్లలో నాన్న నన్ను ఒక్కసారి కూడా తిట్టలేదు. నిరుత్సాహపర్చలేదు. నాకు సర్వస్వం ఆయనే. ఒక స్నేహితుడిలా ఈ జర్నీలో తోడుగా ఉన్నాడు. 'లెనిన్'ను తన భుజాలపై మోశాడు. అక్కినేని అభిమానులకు మంచి సినిమాను అందించాలనే తపనతో వర్క్ చేశాడు' అని అఖిల్ చెప్పారు. ఇక అభిమానుల గురించి మాట్లాడుతూ.. 'ఎన్నో జన్మల పుణ్యం చేస్తే ఇలాంటి అభిమానులు దొరుకుతారు. ఫ్యాన్స్ కోసం అయినా హిట్ కొట్టాలని మా ఆవిడతో ఎప్పుడూ చెప్పేవాడిని. నన్ను నమ్మిన ప్రేక్షక దేవుళ్లందరికీ ఒక్కటే మాట చెబుతున్నాను. నేనేం కాలర్ ఎగరేయను.. విజయం సాధించాం అని గర్వపడను. ఇప్పటి నుంచి నా కొత్త ప్రయాణం మొదలవుతోంది. నేను చేయాలనుకుంటున్న యుద్ధాన్ని ప్రశాంతంగా చేస్తానని అన్నారు.

-----------



# డబ్బుల కోసమే సినిమాల్లోకి వచ్చా..

## ఒకప్పుడు కూలీ పని కూడా చేశా: విజయ్ సేతుపతి



సినిమా పరిశ్రమలో ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండా, కేవలం తన అద్భుత నటనతో 'మక్కల్ సెల్వన్' (ప్రజల నటుడు)గా ఎదిగిన విజయ్ సేతుపతి.. తమిళ, తెలుగు ప్రేక్షకులలో సంపాదించుకున్న గుర్తింపు ప్రత్యేకమైనది. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఆయన తన చిన్ననాటి కష్టాలు, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి పంచుకున్న విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి."చిన్నప్పుడు మా కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉండేది. మా నాన్న మా కోసమే చాలా అప్పులు చేశారు. అవి తీర్చలేక సతమతమయ్యేవాళ్లం. కొన్నిసార్లు అప్పులవాళ్లు మా ఇంటిపైకి గొడవకు వచ్చేవారు. ఆ సమయంలో మా నాన్న ఒంటరిగా బాధపడకూడదని నేను ఎప్పుడూ ఆయన పక్కనే కూర్చునేవాడిని" అని సేతుపతి గుర్తుచేసుకున్నారు.ఎన్ని కష్టాలున్నా ప్రతిరోజు రాత్రి 9.30 గంటలకు నాన్న బుల్లెట్ బండిపై వస్తూ ఫ్రైడ్ రైస్ తెచ్చేవారని, కుటుంబమంతా కలిసి దాన్ని పంచుకుని తినే ఆ క్షణాలు తన జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకాలని చెప్పారు. నటుడు అవ్వాలనేది విజయ్ సేతుపతి లక్ష్యం కాదట. కేవలం కుటుంబ బాధ్యతలు, డబ్బుల కోసమే ఆయన రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టారు. సినిమాల్లోకి రాకముందు ఆయన స్కూల్ రోజుల్లో కూలీ పనికి వెళ్లారు. ఆ తర్వాత రిటైల్ స్టోర్‌లో సేల్స్‌మ్యాన్‌గా, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో క్యాషియర్‌గా, ఫోన్ బూత్ ఆపరేటర్‌గా పనిచేశారు. ఆ తర్వాత దుబాయ్ వెళ్లి అక్కడ అకౌంటెంట్‌గానూ ఉద్యోగం చేశారు.దుబాయ్ నుంచి ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత నాటక రంగానికి చెందినవారితో ఏర్పడిన పరిచయమే విజయ్ సేతుపతి జీవితాన్ని మలుపు తిప్పింది. మొదట్లో సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్లు చేస్తూ.. 'తెన్మేర్కు పరువకాట్రు' చిత్రంతో హీరోగా మారారు. ఆ తర్వాత 'సూదు కవ్వమ్', 'విక్రమ్ వేద', 'పిజ్జా', 'మహారాజా' వంటి విలక్షణమైన చిత్రాలతో స్టార్ హీరోగా నిలదొక్కుకున్నారు. ప్రస్తుతం ఆయన హీరోగా నటించిన 'ట్రైన్', 'స్లమ్ డాగ్' సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

# కష్టాలు లేనిది ఎవరికి?

## : నటుడు 'శుభలేఖ' సుధాకర్



'శుభలేఖ' సుధాకర్ .. విభిన్నమైన పాత్రలకు కెరాఫ్ అడ్రెస్ గా కనిపిస్తారు. ఇటు సినిమాలలోను .. అటు సీరియల్స్ లోను ఎన్నో విలక్షణమైన పాత్రలను పోషించి మెప్పించినవారాయన. తాజాగా ' సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "మొదటి నుంచి కూడా నటన అంటే చాలా ఇష్టంగా ఉండేది. అదే నన్ను సినిమాల వైపుకు నడిపించింది. 'శివ' సినిమా తరువాత చాలా గ్యాప్ వచ్చింది. ఆ సమయంలో నేను చాలా ఇబ్బందిపడ్డాను. ఏం చేయాలో .. ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి అది" అని అన్నారు."జీవితంలో కష్టాలు లేనివారంటూ ఎవరూ ఉండరు. ఎవరికి ఉండవలసిన కష్టాలు వారికి ఉంటూనే ఉంటాయి. అలా ఎన్నో కష్టాలను ఎదుర్కొని నిలబడ్డాను. అందువలన నాకు ఆకలి బాధ తెలుసు. ఎవరైనా ఆకలి అంటే.. సాయం చేయకుండా ఉండలేను. అలా ఎంతోమందికి సాయం చేసినవాడిని నేను. అయితే కొంతమంది దానిని అవకాశంగా తీసుకుంటున్నారని గ్రహించిన తరువాత, అవసరం ఏమిటనేది తెలుసుకున్న తరువాతనే సాయం చేయడం మొదలుపెట్టాను" అని చెప్పారు. 'ఒకానొక సమయంలో సినిమాలలో పూర్తిగా అవకాశాలు తగ్గినప్పుడు టీవీ సీరియల్స్ నాకు అన్నం పెట్టాయి. అందువలన నేను వాటితోనే బిజీ అయ్యాను. ఈ మధ్య కాలంలో మళ్లీ సినిమాలలో మంచి వేషాలు పడుతున్నాయి. అందుకు చాలా సంతోషంగా ఉంది. టీవీ .. సినిమా అనే వాటిని నేను వేరుగా చూడను. నటుడిగా ముందుకు వెళుతున్నానా లేదా అనేది మాత్రమే చూస్తాను. నేను భగవంతుడిని బలంగా నమ్ముతాను. మన ప్రయత్నం మంచిదైతే .. అందులో నిజాయితీ ఉంటే ఆయన సాయం తప్పకుండా అందుతుంది" అని అన్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com